




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




### ప్రజలు తమ హక్కులను ఉపయోగించుకుని బాధ్యతలను విస్మరించకుండా

# దేశ సేవకు, దేశాభివృద్ధికి పాటుపడాలి

● రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ● వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17):** ప్రజలందరూ తమ హక్కులను ఉపయోగించుకుంటూ బాధ్యతలను విస్మరించ కుండా దేశ సేవకు, దేశాభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహిం చిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజని,భారత స్వాతంత్ర్య పోరాటంలో జాతీయ నాయకులు పాల్గొని బ్రిటిష్ వారి నుండి భారత జాతిని విముక్తి చేసినప్పటికీ ఆనాడు దేశవ్యాప్తంగా ఉన్న 562 సంస్థానాలలో మెజారిటీ సంస్థానాలు భారతదేశంలో విలీనమయ్యాయన్నారు. దేశమంతా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య సంబరాల్లో కేరింతలు వేస్తుంటే హైదరాబాద్ సంస్థాన ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యానికై పోరాడుతూనే ఉన్నారని సభాపతి తెలిపారు. మిగతా 3లో

## లంబాడి తెగ హక్కుల పరిరక్షణపై

## రాష్ట్రపతిని కలిసిన బీజేపీ నేత బిక్కునాథ నాయక్

**ఎస్టీ హెూదా తొలగింపుకు కాంగ్రెస్ నేతల ప్రయత్నాలపై రాష్ట్రపతికి వినతి**



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17) :** తెలంగాణలో లంబాడీ తెగకు షెడ్యూల్డ్ తెగ (ఎస్‌టి) హెూదా రద్దు చేసేందుకు కొంత మంది కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రయత్నాలపై రాష్ట్రపతిని కలిసినట్లు బీజేపీ ఎస్‌టి మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు, తమిళనాడు ఇన్ చార్జి నానావత్ బిక్కునాథ నాయక్ తెలిపారు. బుధవారం నాడు ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును రాష్ట్రపతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లంబాడీలకు ఎస్‌టి హెూదా రాజ్యాంగం ద్వారా లభించిందని, దాన్ని తొలగించాలన్న డిమాండ్లు పూర్తిగా అన్యాయమైనవని రాష్ట్రపతికి వివరించారు. ముఖ్యంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు, మాజీ ఎంపీ సోయం బాపురావు సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. లంబాడీ తెగ భారత సంస్కృతికి భాగం, వారి జీవనశైలి, సంప్రదాయాలు గిరిజన తెగల తత్వాన్ని ప్రతిబింబిస్తాయి. అలాంటి తెగను ఎస్‌టి జాబితా నుంచి తొలగించడం అనేది మానవ హక్కులకూ, సామాజిక న్యాయానికీ విరుద్ధం అని బిక్కునాథ నాయక్ పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాలకు ఉద్దేశించిన సంక్షేమ పథకాల ద్వారా లంబాడీలకు ప్రయోజనం జరుగుతోందని, అలాంటి హెూదాను ఎత్తివేయడం వారు చేస్తున్న పురోగతిని వెనక్కి నెట్టి వేయడమే అవుతుందని స్పష్టంచేశారు. ఈ అంశంపై రాష్ట్రపతికి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. లంబాడీ తెగకు రాజ్యాంగ పరిరక్షణ కొనసాగించాలని, ఎస్‌టి జాబితా నుంచి తొలగించాలన్న ప్రతిపాదనలను తిరస్కరించాలని రాష్ట్రపతిని కోరినట్లు వెల్లడించారు.

## సీఎస్కే విల్లాస్‌పై 'బింజుసరియా' పంజా..!

- కోరలు చాచిన కాలుష్య భూతం
- ఇష్టారాజ్యంగా విడుదల చేస్తున్న కాలుష్యం
- నీరు వాడాలన్నా.. గాలి పీల్చాలన్నా భయాందోళన
- కన్నెత్తి చూడని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు
- విలవిల్లాడుతున్న సీఎస్కే విల్లాస్ ప్రజానీకం



కాలుష్యం వెదజల్లుతున్న బింజుసరియా పరిశ్రమ ఇదే...

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 17): కాలుష్య కారక పరిశ్రమల కారణంగా పచ్చని వాతావరణం పూర్తిగా విధ్వంసమవుతూనే ఉంది. ఇందులో ముఖ్యంగా స్పాంజ్ ఐరన్ పరిశ్రమల నుండి వెదజల్లే కాలుష్యం అంతా ఇంతా కాదు. ప్రజలు నివసించే పరిసర ప్రాంతాల్లో ఉన్న స్పాంజ్ ఐరన్ పరిశ్రమల నుండి వచ్చే కాలుష్యాన్ని భరించలేక అనారోగ్యాల బారిన పడుతున్నవారు ఉన్నారు. షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని సీఎస్కే విల్లాస్‌లో నివాసం ఉంటున్న ప్రజల దీనగాధ ఇది. ప్రశాంత వాతావరణం, పచ్చదనం మధ్య నివసించాలనే ఉద్దేశ్యంతో లక్షలు ఖర్చు చేసి ఇండ్లు కొన్న వారు నేడు ఇక్కడుంటే అనారోగ్య సమస్యలతో సతమవుతూ బతకాల్సిందేనంటున్నారు. సీఎస్కే విల్లాస్‌లో ఉండే వారంతా అక్కడ సమీపంలో ఉన్న మిగతా 2లో

## మహిళ సమాజానికి శక్తి

● చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17)**ః మహిళా ఆరోగ్యం బలపడితే కుటుంబం సుస్థిరంగా నిలుస్తుందని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. చేవెళ్లలోని కేజీఆర్ గార్డెన్‌లో ఆరోగ్య మహిళా-శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.... మహిళా ఆరోగ్యం బలపడితేనే కుటుంబం సుస్థిరంగా నిలుస్తుందని, ఆరోగ్యవంతమైన మహిళా కుటుంబానికి బలం, సమాజానికి శక్తి అవుతుందన్నారు. మహిళలకు పౌష్టికాహారం, వైద్య సధుపాయాలు అందించడంతో పాటు వారిలో ఆరోగ్య అవగాహన పెంపొందించడం అత్యవసరమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళాలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా ముందుకు రావాలని సూచించారు. మహిళల కోసం ప్రధాని మోడీ అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం టీబీ రోగులకు న్యూట్రిషన్ కిట్టు అందజేశారు. ఈకార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌వో వెంకటేశ్వర్‌రావు, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం,డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో నాగేంద్రబాబు, జిల్లా మెడికల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి మహ్మద్ షఫోద్దీన్, తహసీల్దార్ కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## గత ప్రభుత్వం తెలంగాణలో

# విద్య, వైద్యానికి పెద్దపీట

● ప్రస్తుతం విద్య, వైద్యాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం ● అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17):** గత ప్రభుత్వంలో కేసీఆర్ విద్యా, వైద్యానికి పెద్ద పీట వేశారని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణానికి, జల్ పల్లి మున్సిపాలిటీ, ఎర్రకుంట వాటర్ ట్యాంక్ దగ్గర బుధవారం మండల రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు, బిఆర్ఎస్ నాయకులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ. గత పది సంవత్సరాలలో తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేశారని అన్నారు. ప్రతి పేద విద్యార్థికి విద్య అందుబాటులో ఉండాలని గురుకులాలను మంజూరు చేసి, మిగతా 2లో

# ఔషధమే ఆరోగ్యం...

**-రాబోయే రోజుల్లో ఔషధ భాండాగారంగా తోల్కట్ట**

**-మాజీ భారత ప్రధాని పీవీ నరసింహారావు ట్రస్ట్‌లో ఔషధ మొక్కలు నాటిన మంత్రి శ్రీదర్ బబు - ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు మళ్లీ ప్రారంభిస్తున్నాం చేవెళ్ల ప్రజల దాహార్తి తీరుస్తాం -చేవెళ్ల ప్రాంత ప్రధాన రహదారికి 30 కోట్ల నిధులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే...**





మొయినాబాద్ మేజర్ న్యూస్ సెప్టెంబర్ 17 ) రామానంద తీర్థ స్వామి ఆశయాలకు అనుగుణంగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ట్రస్ట్ ఔషధ భాండాగారంగా మారుతుందని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు అన్నారు బుధవారం ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని తోల్కట్ట రెవెన్యూ లో గల మాజీ భారత ప్రధాని పీవీ నరసింహారావు ట్రస్ట్ లో ఎమ్మెల్సీ సురభి వాణిదేవి ఆధ్వర్యంలో ఔషధ మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పామన భీమ్ భరత్ తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రామానంద తీర్థ స్వామివారి ఆలోచన మేరకు వారి ఆశయాలకి అనుగుణంగా ఒక ఇన్సిట్యూట్ని ప్రారంభించి పీవీ నరసింహారావు వారి సహచరులు అందరు కూడా ఈరోజు ఒక ప్రత్యేకమైన సంకల్పనతో ఔషధ మొక్కలు నాటడం ఆనందంగా ఉందన్నారు రాబోయే తరాలకు ఈ ప్రాంతం ఔషధ భాండాగారంగా మారుతుందన్నారు

పెరుగుతున్న అవసరాన్ని బట్టి ఔషధ మొక్కల వాల్యూను దృష్టిలో పెట్టుకొని మరి ఈ ట్రస్టుకు సంబంధించిన పెద్దలు అందరు కూడా కలుసుకొని దాదాపు ముప్పై సంవత్సరాలు క్రితం ఇక్కడ భూమిని కేటాయింపు చేసుకొని ఒక రీసెర్చ్ ఇన్సిట్యూట్ గా పెద్ద ఎత్తున తీసుకెళ్లాలని వారి ఆలోచన గొప్పదన్నారు ఎమ్మెల్సీ వాణిదేవి ఆధ్వర్యంలో ఈ ట్రస్ట్ మరింత బలోపేతంగా పనిచేస్తుందన్నారు

ఈనాడు వందలాది ఔషధ మొక్కలను విద్యార్థుల చేతుల మీదుగా ఇక్కడ ఉన్న ప్రజా ప్రతినిధుల చేతలు మీదుగా రీసెర్చ్ కమిటీకి సంబంధించిన సభ్యులు ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం నాకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు

ఈ ప్రాంతం ఆనాడు ప్రాణహిత చేవెళ్ల సంబంధించి తాగునీరు తీసుకురావాలని ప్రయత్నం చేసిన అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు

ఈ ప్రాంత రైతు సోదరులకు ఏ విధంగా సాగునీరు అందించాలనే విషయంపై ప్రణాళికలు రచిస్తున్నాం రెండు ప్రాజెక్టులకు సంబంధించి కృష్ణానది జలాలు, గోదావరి నది జనాలని తీసుకురావాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని తెలిపారు ఈ ప్రాంతానికి సంబంధించి రోడ్డు విస్తరణకు దాదాపు 30 కోట్ల రూపాయలతో ఇక్కడ రావాల్సిన ప్రధానమైన రోడ్డు సాంక్షన్ చేయించడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో ముడిమల పిఎసిఎస్సి చైర్మన్ ప్రతాపరెడ్డి మాజీ సర్పంచ్ లు సత్యనారాయణ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీలు మొంద్ర రవి రామిరెడ్డి మొయినాబాద్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మానయ్య టిపిసిసి సభ్యులు షాబాద్ దర్శన్ వెంకట్ రెడ్డి మహేందర్ ముదిరాజ్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు

# సీఎస్కే విల్లాస్‌పై 'బింజుసరియా' పంజా..!






**మొదటిపేజీ తరువాయి...** బింజుసరియా స్పాంజ్ ఐరన్ పరిశ్రమ వెదజల్లే కాలుష్యంతో నిత్యం సతమతమవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

'బింజుసరియా' తో బెంబేలెత్తుతున్నాం...

పరూఖ్‌నగర్ శివారులోని 308,309, 395,396,397,398,399 సర్వే నెంబర్లలో 2003 సంవత్సరంలో బింజుసరియా స్పాంజ్ ఐరన్ పరిశ్రమ వెలసిందని సీఎస్కే విల్లాస్ ప్రజలు చెపుతున్నారు. ఈ పరిశ్రమకు సమీపంలోనే షాద్‌నగర్ ప్రజలకు ఒకప్పుడు దాహార్తి తీర్చిన బొబ్బిలి చెరువు ఉండేది. ఇక్కడి నుండి గ్రామ పంచాయితీ బోరు మోటార్ల ద్వారా ఫరూఖ్‌నగర్‌తో పాటుగా షాద్‌నగర్ పట్టణానికి తాగునీరు సరఫరా అయ్యేది. అయితే ఈ బింజుసరియా వంటి పరిశ్రమలు వెదజల్లే కాలుష్యం కారణంగా ప్రస్తుతం ఆ చెరువు నీరు పూర్తిగా పనికి రాకుండా పోయింది. బొబ్బిలి చెరువు పరిస్థితి ఇలా తయారయితే పక్కనే ఉన్న మా సీఎస్కే విల్లాస్‌లలో మరీ ఘోరంగా తయారయ్యిందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం పగలు రాత్రి అనే తేడా లేకుండా బింజుసరియా పరిశ్రమ పెద్ద ఎత్తున కాలుష్యం వెదజల్లుతుందని వాపోతున్నారు. పరిశ్రమ నుండి వచ్చే పొగ ఇండ్లలోనికి రావడంతో గోడలు, బట్టలు, నీరు నలుపురంగులోనికి మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దట్టమైన పొగలు రావడంతో చిన్నారుల నుండి వృద్దుల వరకు నిత్యం శ్వాసకోశ వ్యాదులతో సతమతమవుతున్నామని తమ గోడును మీడియా ముందు వెల్లబోసుకుంటున్నారు.

దేవుడికి పెట్టే పూలు సహితం ....

బింజుసరియా పరిశ్రమ వెదజల్లే కాలుష్యం కారణంగా ఇంటి గోడలు, బండలు మసిబారడమే గాక ఆరు బయట పెరట్లో పెట్టుకున్న చెట్లు పూర్తిగా నలుపురంగులోనికి మారిపోతున్నాయని సీఎస్కే విల్లాస్ ప్రజలు వాపోతున్నారు. కనీసం దేవుడికి పూజ చేసేందుకు పూలు కోసుకుని పెట్టాలన్నా మసిబారిన పూలను పెట్టలేకపోతున్నామంటున్నారు. పోగ కారణంగా ఇండ్లలో నిలువ ఉంచిన నీరు నల్లగా ఎలా మారిందో చూడండి అంటూ మీడియాకు చూపిన దృశ్యాలు కలచివేశాయి. కనీసం ఆరుబయట బట్టలు కూడా ఆరవేసుకోలేని పరిస్థితుల్లో ఉన్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పరిశ్రమపై చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయండి – మీనాక్షి , సివెస్కే విల్లాస్.

ఇష్టారాజ్యంగా కాలుష్యం వెదజల్లుతూ మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తున్న పరిశ్రమపై చర్యలు తీసుకోవాలి. పచ్చదనం ప్రశాంత వాతావరణంలో ఆహ్లాదంగా ఉండాలనుకుని లక్షలు ఖర్చు పెట్టి ఇక్కడ ఇండ్లు కోన్నాము. ప్రస్తుతం పరిశ్రమ కాలుష్యం కారణంగా ఇక్కడ ఉండాలంటేనే భయం వేస్తుంది. అధికారులు పరిశ్రమపై చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయండి.

ఒక్కసారి ఈ నీరు చూడండి, మా గోస తెలుస్తుంది – రామ్మూర్తి, సీఎస్కే విల్లాస్ నివాసి.

పరిశ్రమ నుండి వచ్చే పోగ కారణంగా మా ఇండ్లలో నిలువ ఉన్న ఈ నీటి రంగు చేస్తే మా గోస మీకు అర్దమవుతుంది. ప్రతి రోజు వాడే నీటి రంగు పూర్తిగా నలుపు రంగులోనికి మారుతుంది. రాత్రి పడుకుంటే పొద్దున సరికి ముక్కుపుటాలలో నల్లటి పొగ ఏర్పడుతుంది. దీంతో ఎన్నో శ్వాసకోస సమస్యలు ఏర్పడుతున్నాయి. మా జీవితాల్లో ఈ పరిశ్రమ ఒక భూతంలా తయారయ్యింది. అధికారులు చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయండి.

## ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంపిడిఓ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ

జిల్లేడు చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:17): మండల కేంద్రంలోని ఎం పి డి ఓ కార్యాలయంలో, తహశీల్దార్ కార్యాలయంలో జాతీయ జండా ను ఎగుర వేశారు. ఎం పి డి ఓ కార్యాలయంలో ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జగదీశ్వర్ లు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాలలో ఎం పి ఓ. హున్మంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు, ఎం పి డి ఓ. సిబ్బంది, తహశీల్దార్ , డిప్యూటీ తహశీల్దార్ భాస్కర్, ఆయా పార్టీల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# గత ప్రభుత్వం తెలంగాణలో విద్య, వైద్యానికి పెద్దపీట



**మొదటిపేజీ తరువాయి...** మైనారిటీల కోసం 200 గురుకులాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే వైద్యానికి సంబంధించి ప్రతి పేదవారికి వైద్యం అందాలనే సంకల్పంతో కేసీఆర్ పట్టణ, గ్రామంలో బస్తి దవాఖానాలను, అర్బన్ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేశారన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో 13 బస్తీ దావకానాలు, 7 అర్బన్ హెల్త్ సెంటర్లను నియమించడం జరిగిందని, అందులో భాగంగానే జల్ పల్లి మున్సిపాలిటీ ఎర్రకుంటాలో స్థలాన్ని పరిశీలించామన్నారు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకం ఇవ్వలేమని కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసింది అన్నారు. పేదల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ అమలు చేసేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ ఎమ్మార్వో ఇందిరాదేవి, జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్, మాజీ చైర్మన్ అబ్దుల్లా సాది, జల్ పల్లి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామేద్, మాజీ కౌన్సిలర్లు పల్లపు శంకర్, జల్ పల్లి బిఆర్ఎస్ మైనారిటీ అధ్యక్షులు షేక్ అఫ్జల్, యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్, బదరుద్దీన్, ఆరిఫ్ అలీ, బర్కత్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## 108 సిబ్బంది సేవలు ఎంతో అభినందనీయం...

**అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కట్టమీద శ్రీను**



మొయినాబాద్ మేజర్ న్యూస్ సెప్టెంబర్ 1724 గంటలు ప్రజలకు ఏ ఆపద వచ్చిన వెంటనే అక్కడికి చేరుకొని ఆసుపత్రులకు తీసుకువెళ్లే 108 సిబ్బంది సేవలు అభినందనీయమని వారు భగవంతునితో సమానమని హిమాయత్ నగర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కట్టమీది శ్రీను పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో 108 సిబ్బందికి హిమాయత్ నగర్ చౌరస్తాని అంబేద్కర్, బాబు జగ్జీవన్రాం విగ్రహాల ముందు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యకుడు కట్టమీది శ్రీను మాట్లాడుతూ24 గంటలు ప్రజలకు ఏ ఆపద వచ్చిన చికిత్స అందిస్తూ ఆసుపత్రులకు తరలిస్తూ వారు చేస్తున్న సేవాలు అభినం నీయమన్నారు. 108 సిబ్బంది భగవంతునితో సమానమని తెలిపారు. ఉద్యోగం అనే కాకుండా సమాజికంగా వారు ఎంతో ఓపికతో సేవాలు నిర్వహిస్తున్నారని గుర్తుచేశారు. అలాంటి వారిని మనం గౌరవించుకోవాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఫైలు శ్రీదర్, కట్టమీది ప్రకాష్, షాబాద్ దర్శన్, బుర్రకాయల మహేష్ ముదిరాజ్, కంజర్ల శివయ్య, కట్టమీది రాకేష్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## మోడీ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించిన బీజేపీ



యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17 ): భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మ దినాన్ని పురస్కరించుకొని బుధవారం యాచారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. మోడీ పుట్టినరోజును కేక్ కట్ చేసి ఒకరికొకరు బిజెపి శ్రేణులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రధాని మోడీ పాలనలో భారతదేశం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని, ప్రజలకు అన్ని విషయాల్లో భరోసనిస్తూ సుభిక్షమైన పాలన అందిస్తున్నారని, ప్రపంచ అగ్రదేశాలతో పాటు, భారతదేశాన్ని ఉన్నత స్థాయిలో నిలపడం లో కీలకంగా పని చేస్తున్నారని, ప్రపంచ దేశల్లో భారతదేశాన్ని అగ్రగామిగా చేయడమే లక్ష్యంగా పాలన చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 25 మంది బిజెపి కార్యకర్తలు రక్తదానం చేశారు.

### ప్రజలు తమ హక్కులను ఉపయోగించుకుని బాధ్యతలను విస్మరించకుండా

# దేశ సేవకు, దేశాభివృద్ధికి పాటుపడాలి



మొదటిపేజీ తరువాయి... 85 శాతం ప్రజలు మాట్లాడే స్థానిక భాషపై అణచివేత, వెట్టిచాకిరి, బానిసత్వం కొనసాగిందని మరోవైపు నిజాం ప్రైవేట్ సైన్యం మరియు రజాకార్ల దమనకాండ కొనసాగ డంతో ఈ నిర్భందానికి వ్యతిరేకంగా తెలంగాణా ప్రజలు చైతన్యం అయి సాయుధ రైతాంగా పోరాటా లు చేసి ఎంతో మంది తమ ప్రాణాలు కోల్పోయా రని సభాపతి ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతులను రుణ విముక్తి చేయడానికి దేశ చరిత్రలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందని అన్నారు. వికారాబాద్ జిల్లాలో రైతు రుణ మాఫీ పథకం క్రింద మొత్తం 1 లక్ష 358 మంది రైతన్నలకు 8 వందల 49 కోట్ల రూపాయలు రుణ మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ. 12 వేల పెట్టుబడి సాయాన్ని అందజేస్తున్నట్లు, కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయగా ఈ పథకం క్రింద వికారాబాద్ జిల్లాలో ఈ వానాకాలంలో 2 లక్షల 76 వేల 537 మంది రైతులకు గాను 363 కోట్ల 10 లక్షల రూపాయలు ఆయా రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. నిరుపేదల ప్రతి ఒక్కరి సొంత ఇంటి కల నిజం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని ఇందులో భాగంగా జిల్లాకు మంజూరైన 13 వేల 640 ఇళ్ళలో ఇప్పటివరకు 11 వేల 681 గృహాలు నిర్మించడానికి ఆమోదించడం జరిగిందని ఆయన అన్నారు. మహాలక్ష్మి పథకం క్రింద తెలంగాణ రాష్ట్రంలోని మహిళలందరికి ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడుచున్నదని అదేవిధంగా పేద కుటుంబాలకు 500 రూపాయలకే సబ్సిడీ వంట గ్యాస్ సిలిండర్ ను అందించి మహిళల వంటింటి కష్టాలను దూరం చేసిందని ఆయన అన్నారు. గృహ జ్యోతి పథకం కార్యక్రమం ద్వారా జిల్లాలో 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుతున్న మొత్తం 1 లక్ష 39 వేల 812 కుటుంబాలకు ఉచితంగా సరఫరా జరుగుతున్నదని ఆయన తెలిపారు. చేయూత పథకం ద్వారా వికారాబాద్ జిల్లాలో మొత్తం 1 లక్షా 9 వేల 283 మంది లబ్దిదారులకు ప్రతి నెలా 27 కోట్ల 36 లక్షల రూపాయల ఆసరా పెన్షన్లు చెల్లించబడుతోందని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ



భరోసా క్రింద జిల్లాలో 19 వేల 888 కుటుంబాలకు 11 కోట్ల 93 లక్షల చెల్లింపులు చేయడం జరిగిందన్నారు. పేదలు కడుపునిండా, తృప్తిగా అన్నం తినాలనే మంచి మనసుతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని ఇస్తున్నట్లు అదేవిధంగా పదేళ్ళ తరువాత అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను ఇచ్చే కార్యక్రమం జరుగుతున్నదని ఆయన అన్నారు. ప్రభుత్వ వసతి గృహాలలో ఉంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడానికి పది సంవత్సరాల తరువాత డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచడం జరిగిందని ఆయన అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచిందని ఆయన తెలిపారు.

జిల్లాలో 235 కోట్ల రూపాయల వ్యయంతో వికారాబాద్ మెడికల్ కళాశాల, కొడంగల్ లో 125 కోట్ల రూపాయలతో ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణంలో ఉన్నాయ ఆయన తెలిపారు. వికారాబాద్ లో నూతన జిల్లా ఆసుపత్రిని ప్రారంభించగా, పరిగి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 30 పడకల ఆస్పత్రి నుంచి 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయడానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. 2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వానిదని ఆ సంకల్పానికి దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2047' అని సభాపతి తెలిపారు.

2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చే మహత్తర లక్ష్య పత్రంగా తెలంగాణ రైజింగ్ - 2047 ఉంటుందని, ఇది కేవలం ప్రణాళిక కాదు ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పంతో పనిచేస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా అభివృద్ధిలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులను భాగస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని సభాపతి తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాల విద్యార్థినీల సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ సారథి కళాకారులు ఆలపించిన గేయాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థినీలకు స్పీకర్ చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, తాండూర్ శాసన సభ్యులు మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, బీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాసేవతో గౌరవాన్ని కాపాడుకోవాలి - కలెక్టర్

- ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలి
- ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా..



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17):**

ప్రభుత్వ ఉద్యోగులు తమ విధి నిర్వహణలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించడంతో పాటు, నీతి - నిజాయితీ తో వ్యవహరించి తమ గౌరవాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి సూచించారు.

బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ గీతాన్ని ఆలపించి గౌరవ వందనం చేశారు. ముందుగా కలెక్టర్, డీసీపీకి పోలీసులు గౌరవ వందనం సమర్పించారు.

ఈ వేడుకలో మేడ్చల్ డీసీపీ కోటి రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. "ప్రభుత్వ ఉద్యోగి తన స్థానాన్ని ప్రజాసేవకు అంకితం చేసినప్పుడు మాత్రమే ఆ ఉద్యోగానికి గౌరవం పెరుగుతుంది. ప్రజల సమస్యలు తెలుసుకొని, వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందించడం ద్వారా నిజమైన పాలన



సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జేఎల్బీ హరిప్రియ, డీఆర్డీఓ సాంబశివరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి వినోద్ కుమార్, డీఈఓ విజయ కుమారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంమోహన్, మైనారిటీ సంక్షేమ అధికారి కాంతమ్మతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## దౌల్తాబాద్‌లో ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు....



**వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్(సెప్టెంబర్ 17):**

మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పీహెచ్ సీ హాస్పిటల్ రోగులకు పాలు ,పండ్లు అందజేశారు. అనంతరం స్విట్స్ పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అశోక్, తాలూకా కన్వీనర్ కొంగ్రు నరసింహులు, బిజెపి మాజీ మండల అధ్యక్షులు సతీష్ ముదిరాజ్, మాజీ వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, బీజేపీ నాయకులు అంజన్ కుమార్, బుగ్గప్ప, శానప్ప, రామకృష్ణ, మాధవ్, గోపాల్, బసవరాజ్, మల్లేష్, ప్రతాపరెడ్డి బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్వతాపూర్‌లో ఘనంగా శ్రీ పోచమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు



మేడిపల్లి, మేజర్ న్యూస్( సెప్టెంబర్ 17): పీర్జాదిగూడ కార్పోరేషన్ పరిధిలోని పర్వతాపూర్‌లో గల శ్రీ పోచమ్మతల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలను బుధవారం పర్వతాపూర్ వాసులు, ఆలయ కమిటీ సభ్యులు అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు మాజిమంత్రి, మేడ్చల్ శాసన సభ్యుడు చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డిలు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి,కొల్తూ రి మహేష్ మదుసూదన్ రెడ్డి, బొడిగె స్వాతి కృష్ణా గౌడ్, ఎడవెల్లి రఘువర్దన్ రెడ్డి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ నగరపాలక సంస్థలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు...




**మేడిపల్లి, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 17):**

పీర్జాదిగూడ నగరపాలక సంస్థ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని 2025 ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారి కె.సత్యనారాయణ చేతుల మీదులుగా జరిగినట్లు నగర కమిషనర్ టిఎస్ విఎన్ త్రిల్లేశ్వర్రావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జెండావిష్కరణ అనంతరం సెప్టెంబర్ 17-2025 నుండి 02 అక్టోబర్-2025 వరకు జరిగే "స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా "స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా అడిషనల్ కమిషనర్ మురళిమోహన్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభాశంకర్, డిప్యూటీ ఇ.ఇ జి. సాయినాథ్ గౌడ్, మేనేజర్ క్రాంతికుమార్, రెవెన్యూ అధికారి కిశోర్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సాయుధ పోరాట స్ఫూర్తితోనే ప్రజాపాలన

## షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 17) : ప్రపంచ ఉద్యమాల చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటం గొప్పదని, ఆ పోరాట స్ఫూర్తితోనే ప్రజాపాలన ను సాదించుకున్నామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సెప్టెంబరు 17 ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా షాద్‌నగర్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఇందులో బాగంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, మరియు ప్రభుత్వ కార్యాలయాల ముందు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటుగా ప్రొఫేసర్ కోదండరాం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గోన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ బానిస సంకెళ్లు తెంచడానికి అమరులైన వారికి వారు ఘన నివాళిలర్పించారు. సామాజిక న్యాయం, ప్రజల ఆకాంక్షలే ప్రభుత్వ లక్ష్యమన్నారు. స్వేచ్ఛ,సమానత్వంలో తెలంగాణ రోల్‌మోడల్‌గా నిలుస్తుందన్నారు. ప్రపంచస్థాయిలో మన తెలంగాణ విద్యార్థులు రాణించాలంటే విద్య ఒకటే మార్గమని, అందుకోసమే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌లను ప్రారంబించినట్లు తెలిపారు. భవిష్యత్ తెలంగాణ కోసం విద్యపై ప్రభుత్వం భారీ పెట్టుబడి పెట్టిందన్నారు. తెలంగాణసాయుధ పోరాటంలో మహిళల పాత్ర మరువలేనిదన్నారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లవేళలా కృషిచేస్తుందన్నారు. త్వరలో నూతన విద్యాపాలసీ తీసుకువస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపినట్లు గుర్తుచేశారు. రైతులను రాజులుగా చూడాలనే ద్యేయంతో ఋణమాఫీ చేసి ఆదుకున్నామన్నారు. రైతుల సంక్షేమం విషయంలో ఎలాంటి రాజీ పడబోమని, వారు పండించిన ప్రతి గింజ మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బీసి సేన నాయకులు, జేఏసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ పాలనలో దేశాభివృద్ధి

▶▶ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ▶▶ మోడీ పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిబిరం ▶▶ శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17)ః ప్రధాని మోడీ పదేళ్ల పాలనలో దేశాభివృద్ధిలో ఎంతో మార్పు వచ్చిందని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ పుట్టినరోజు సందర్భంగా బుధవారం బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి దేవాలయంలో మోడీ ఆయురారోగ్యాలతో జీవించేలా భగవంతుడు ఆయనకు శక్తి ప్రసాదించాలని ప్రత్యేక పూజలు, అర్చన చేయించారు. అనంతరం కేజీఆర్ గార్డెన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈశిబిరంలో 75మంది రక్తదానం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.... పదేళ్ల పాలనలో ప్రధాని మోడీ సమాజాన్ని మార్చేశారని, ప్రతి ఒక్కరి గుండెల్లో మోడీ ఉంటారని తెలిపారు. ఎంఐఎం పార్టీ అధినేత ఓవైసీ సైతం ప్రధాని పాలనను మెచ్చుకున్నారని ఈసందర్భంగా గుర్తు చేశారు. హైవే రోడ్లు, రైళ్లు తెచ్చారని, ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకునేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. విపక్షాలు సైతం ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. గతంలో ఇండియా పాసుపోర్టులను ఇతర దేశాలు చిన్నచూపు చూశాయని, ప్రస్తుతం ఇండియా పాసుపోర్టుకు ప్రపంచంలో గుర్తింపు ఉందన్నారు. ప్రతి ఏడాది 12లక్షల మంది విదేశాలకు వెళ్తున్నారని, గతంలో 2లక్షల మంది వెళ్లేవారని అన్నారు. కరోనా సమయంలో ఇతర దేశాలు ఆర్థిక పరిస్థితి మునిగిపోయాయన్నారు. పలుదేశాలకు ఉచితంగా కరోనా వ్యాక్సిన్ అందించిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు. దేశ ఆర్థిక పురోగతికి 4వ స్థానానికి తెచ్చిన ఘనత యుగపురుషుడు మోడీ అని అన్నారు. 33శాతం ఎంపీలు ఉండాలని రిజర్వేషన్ తెచ్చారని చెప్పారు. ఆయన అడుగు జాడల్లో నడిస్తే 2047లో భారత్ వికాస్‌గా మారుతుందన్నారు. అసాధ్యమైనది సుసాధ్యం చేసే సత్తా మోడికే ఉందన్నారు. త్వరలో జీఎస్టీ పన్నులు తగ్గనున్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, సీనియర్ నాయకులు ఆంజనేయులుగౌడ్, కుంచం శ్రీనివాస్, మాణిక్యరెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, ఇంద్రాసేనారెడ్డి, జయశంకర్, అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి, క్రిష్ణగౌడ్, పత్తి సత్యనారాయణ, ఆశోక్, గుడుపల్లి మధుసూదన్‌రెడ్డి, క్రిష్ణ, గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి, చేగూరి ప్రవీణ్, జయసింహారెడ్డి, చాకలి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం

చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జాతీయ జెండా ఆవిష్కరించారు. స్వేచ్ఛ సమాజం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవంగా జరుపుకోవడం జరిగిందన్నారు.

## సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరికి అవగాహ కలిగి ఉండాలి : కందుకూరు ఎస్‌హెచ్‌వో కే.సీతారాం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 17):సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని కందుకూరు ఎస్‌హెచ్‌వో కే.సీతారాం సూచించారు. బుధవారం మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో కమ్యూనిటీ మీటింగ్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ... సైబర్ క్రైమ్ నేరాలు, బాల్య వివాహాలు, ర్యాగింగ్, పోటో మార్ఫింగ్, లోన్‌యాప్స్ వ ంటి సమస్యల భారిన పడకుండా తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి సీఐ వివరించారు. దీనితో పాటు డయల్ 100, షీ టీమ్స్ వంటి పోలీసుల సేవల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ భార్గవి, ఇంచార్జీ విజయలక్ష్మీ , విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేశంపేటలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17): ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కేశంపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం ఇంచార్జ్ ఎంపిడిఓ రవిచంద్రకుమార్‌రెడ్డి ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ ఆజం అలీ, మాజీ జడ్పిటిసి తాంద్ర విశాలశ్రావణ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, నాయకులు శ్రావణ్‌రెడ్డి, ఎంపిడిఓ, రెవెన్యూ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## తాసీల్దార్ ఆజం అలీ సేవలు అభినందనీయం

– మాజీ జడ్పిటిసి తాంద్ర విశాలశ్రావణ్‌రెడ్డి



కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17): కేశంపేట మండలానికి తాసీల్దార్ ఆజం అలీ గత మూడు సంవత్సరాలుగా చేసిన సేవలు అభినందనీయమని మాజీ జడ్పిటిసి తాంద్ర విశాలశ్రావణ్‌రెడ్డి కొనియాడారు. తాసీల్దార్ కార్యాలయంలో బుధవారం తాసీల్దార్ ఆజం అలీని ఆమె శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆయన ఇటీవల కొందుర్గు తాసీల్దార్‌గా బదిలీ అయ్యారు. ఆయన విధి నిర్వహణలో రైతులు, మండల ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. అజం అలీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో సుఖంగా జీవించాలని ఆమె ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడిఓ రవిచంద్రకుమార్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రావణ్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## అచ్చంపేట మాజీ ఎమ్మెల్యేకు కడ్తాల్‌లో ఘన స్వాగతం





కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17): అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్ బిఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి భారతీయ జనతాపార్టీలో చేరి తొలిసారిగా సొంత నియోజకవర్గానికి వెళ్తున్న సందర్భంగా బుధవారం కడ్తాల్ మండల కేంద్రంలో ఆయనకు బిజెపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా జాతీయ బీసికమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్, బిజెపి దళితమోర్చా జిల్లా ఉప్యాక్షులు నింగ్యారి యాదగిరి, ఆమనగల్లు మాజీ జడ్‌పిటిసి కండె హరిప్రసాద్, బిజెపి నాయకులతో కలిసి అచ్చంపేటకు వెళ్తున్న గువ్వలకు బిజెపి నాయకులు గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం మైసిగండి మైసమ్మ దేవాలయానికి చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయిలాల్ నాయక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీశైలం గౌడ్, బిజెపి మాజీ మండల అధ్యక్షులు మన్యా నాయక్, నాయకులు సిద్దిగారి కుమార్, దీపావత్ రవి నాయక్, రమేష్, లక్ష్మణ్ నాయక్, గడ్డం వెంకటేష్, నరేష్ గౌడ్, జంగం వెంకటేష్, పొగాకు వెంకటేష్ రెడ్డి, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేసినా రాష్ట్ర కురువ సంఘం

**▸▸ రాష్ట్ర కురువ సంఘం అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ ఎగె మల్లేష్**

**▸▸ మడుము బంగారం ఉన్న మాసము ఎత్తు పదవి ఉండాలి, క్యామ మల్లేష్**

**బొంరాస్ పేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18)**

మండల పరిధిలోని నాందర్పూర్ గ్రామానికి చెందిన కురువ మల్కప్ప, కురువ రాయి కంటి ఎల్లప్ప లు గొర్రెల కాపర వృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్న కుటుంబంలో గత నెల 28 తారీకున వినాయక చవితి నాడు రోడ్డు ప్రమాద దుర్ఘటనలో 80 గొర్రెలు మృతి చెందాయి. ఇట్టి విషయం తెలుసుకున్న రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ ఎగి మల్లేశం, రాష్ట్ర కురువ సంఘం క్యామ మల్లేశం, షెఫర్డ్ ఆల్ ఇండియా తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షులు బురగడ్డ పుష్పనగేష్, జనరల్ సెక్రెటరీ బండారు నారాయణ, వైస్ ప్రెసిడెంట్ కిష్టగోని సదానందం, సెక్రటరీ, అడిషనల్ ఎస్పీ నరసింహ, రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ తూముకుంట అరుణ్ కుమార్, సంఘం నాయకులు రఘు, తదితర నాయకులతో కలిసి బుధవారం నాడు నాందర్ పూర్ గ్రామానికి వచ్చి బాధితుల కుటుంబాలను జరిగిన దుర్ఘటన విషయాన్ని ఆరా తీసి అడిగి తెలుసుకోని ఓదార్చారు. రాష్ట్ర కురువ సంఘం తరపున ఒక్కో కుటుంబానికి 50000/-వేల రూపాయలు చొప్పున రెండు కుటుంబాలకు కలిపి లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేశారు. అనంతరం ఎగ్గే మల్లేశం మాట్లాడుతూ మీరు కోల్పోయిన దాంట్లో మేము చేసింది చిన్న సహాయం మాత్రమే అని, కురుమలు మొదటగా తమ జీవనోపాధిగా ఉన్న గొర్రెలకు ముందుగా ఇన్సూరెన్స్ చేసుకునే అలవాటు చేసుకోవాలని అన్నారు ఇలాంటి సమయంలో ఇన్సూరెన్స్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వీటితోపాటు కురువ జాతి తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, చదివించలేక ఆర్థిక స్తోమత లేని కుటుంబాలకు రాష్ట్ర కురువ సంఘం సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. మీకు ఎలాంటి సమస్యలు ఉన్న మండల పరిధిలోని మెట్లకుంట గ్రామానికి చెందిన కురువ శ్రీశైలం దృష్టికి తీసుకువస్తే, తమకు తెలియజేస్తాడని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాగే తమ పిల్లలు ఉన్నత చదువులు చదువుకోడానికి హైదరాబాదు వచ్చి చదువుకోటానికి వస్తే రాష్ట్ర కురువ సంఘం కల్పిస్తున్న ఉచిత హాస్టల్ భోజన సౌకర్యాలను వినియోగించుకొని ఇక్కడ ఉండి చదువుకోవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు.



అనంతరం క్యామ మల్లేష్ మాట్లాడుతూ మడుము ఎత్తు బంగారం ఉన్న మాసం ఎత్తు పదవి ఉండాలని, కురువలు రాజకీయంగా ఎదగాలని రాజకీయంగా ఏ ఎలక్షన్ వచ్చిన అన్నిట్లో పాల్గొని విజయం సాధించే దిశగా పనిచేయాలని అన్నారు. కురువలు రాజకీయంగా ఎదగాలని పట్టుదల ఉండి ఆర్థిక స్తోమత లేని వాళ్లకు రాష్ట్ర కురుమ సంఘం, అలాగే నా వంతుగా కూడా ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. రాష్ట్రంలోని కురువలకు ఏ అవసరం వచ్చిన రాష్ట్ర కురువ సంఘం తలుపులు ఎప్పుడు తెరిచి ఉంటాయని గుర్తు చేశారు.

తదనంతరం పుష్ప నగేష్ మాట్లాడుతూ కురువ జాతి గొర్ల కాపరులకు ఎప్పుడు ఏ ఆపద వచ్చినా తమకు తెలియజేయాలని అన్ని విధాలుగా అండదండ ఉంటుందని ఏ ఆపద వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని ఆయన భరోసా కల్పించారు. ముందుగా తమ పిల్లలకు చదువు ఉంటే దేనినైనా సాధించవచ్చు నేటి సమాజంలో చదువుకే ఉన్న గొప్పతనం దేనికి లేదని ఆనాడు మా తల్లిదండ్రులు మమ్మల్ని చదివించినందుకు నేడు మేము ఈ స్థితిలో మీ ముందుకు వచ్చామని మీ పిల్లలు కూడా చదివిస్తే అన్నిటికి చదివే మూల కారణమని ఆ చదివే ఉంటే ఇంకింత ఉన్నత స్థానాలకు చేరుకుంటారని అన్నారు.

ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కురువ సంఘం నాయకులు కురువ గోపాల్, మాజీ ఎంపీడీవో కురువ వెంకటేష్, కురువ పేట నరసింహులు, కురువ నరసింహులు, వికారాబాద్ జిల్లా మండల అధ్యక్షుడు కురువ మహేష్, పూడూరు మండల అధ్యక్షుడు భూపాల్, పరిగి నియోజకవర్గ నాయకులు టీవీ కురువ నరసింహులు, కురువ మల్లేష్, కురువ ఆంజనేయులు, బొంరాస్ పేట్ మండల కురువ సంగం నాయకులు కురువ శ్రీశైలం, విశ్వనాథ్ పల్లి గోపాల్, కురువ శేఖర్, జనగామ బాలప్ప, చిట్లపల్లి మల్లప్ప, మాజీ ఉపసర్పంచ్ పండ్ల శేఖర్, లాలప్ప, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి, ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గండిడ్ నరసిములు గౌడ్,పి ఎస్ ఎస్ చైర్మన్ జయకృష్ణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్, మాజీ వైసీపీ దేశనాయక్, మాజీ ఎంపీటీసీ నర్సింలు నాయుడు, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఎస్పీ ఆఫీసులో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు...



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17):**
తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఉదయం 8:45 గంటలకు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్.పి.) కె.నారాయణ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ...., తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ రోజున రాష్ట్రం ప్రజాస్వామ్య, సమానత్వ, న్యాయ విలువలతో కూడిన పాలనలోకి అడుగు పెట్టిందని గుర్తు చేశారు. పోలీసు అధికారులు, సిబ్బంది మరియు జిల్లా ప్రజలందరికీ ఆయన ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, "ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన మొదటి రోజు ఏ విధంగానైతే సమాజ సేవ చేయాలనే ఉత్సాహంతో విధులలో చేరామో, అదే ఉత్సాహాన్ని చివరి వరకు కొనసాగించాలి" అని పిలుపునిచ్చారు.

తెలంగాణను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలబెట్టడానికి మన వంతు కృషిని నిస్వార్థంగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, వికారాబాద్ డి.ఎస్.పి ఎన్. శ్రీనివాస్ రెడ్డి, ఏ.ఆర్. డి.ఎస్.పి వీరేష్, ఇన్స్పెక్టర్ అధికారులు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పోలీస్ సిబ్బంది మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టులే తెలంగాణ సాయుధ పోరాట వారసులు



**కొడంగల్, మేజర్న్యూస్ (సెప్టెంబరు 17):** కమ్యూనిస్టులే తెలంగాణఫ సాయుధ పోరాట వారసులని సీపీఐ నియోజకవర్గ నాయకుడు జీ.సురేశ్‌కుమార్ అన్నారు. తెలంగాణ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా బుధవారం కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ జెండాను ఆవిష్కరించారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అన్నారు. ఈ కార్యక్రమంలో లాలయ్య, బాబ్యానాయక్, శంకర్‌నాయక్, అశోక్, హుసేన్, రాజునాయక్, పాష, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బలవంతురెడ్డి కుటుంబాన్ని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పరమార్శ



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17)ః**
పెద్దేముల్ మండల గోపాల్‌పూర్ గ్రామంలో గత రెండు రోజుల క్రితం మాదారం బలవంతురెడ్డి అకస్మిక మరణించారు. ఈ విషయాన్ని తెలసుకున్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి బుదవారం సాయంత్రం గోపాల్‌పూర్ గ్రామానికి వెళ్లి మృతి చెందిన బలవంతురెడ్డి కుటుంబ సభ్యులను పరమార్శించారు. బలవంతురెడ్డి మృతి పై కుటుంబ సభ్యులతో తెలసుకున్నాడు. వారితో పాటు తాండూరు ఏఎంసీ చైర్మన్ బాల్‌రెడ్డి, కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయాణరెడ్డి, జిల్లా యువ నాయకులు రుద్రారం మైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తట్టెపల్లి ప్రాథమిక సహకార సంఘం డైరక్టర్ మల్లెశం, సీనియర్ నాయకుడు లీడర్ సర్ధార్ ఖాన్, మాదారం సంజీవరెడ్డి, మైపాల్‌రెడ్డి, మహేష్, రియాజ్, బాల్‌రెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



**దోమ, మేజర్‌న్యూస్(సెప్టెంబర్17)ః** ప్రాథమిక పాఠశాల కొండాయిపల్లి యందు ప్రజా పాలన దినోత్సవం వేడుకలను స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరిపూర్ణ మేడమ్ ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకట్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాలకుఎల్ ఇ డి టి. వి బహుకరించిన గ్రామ పెద్దలు ఆనంద్ గౌడ్ (ఏ ఎస్ ఐ) ని విద్యార్థులకు టై,బెల్ట్ ,ఐడి కార్డులు బహుకరించిన శ్రీ శ్రీకాంత్ రెడ్డి(వీఆర్ ఓ ) గని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరిపూర్ణ, విద్య అధికారి వెంకట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులులాల్య నాయక్, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల బడేంపల్లి ప్రధానోపాధ్యాయులు శివ ప్రసాద్, మండల ప్రజా పరిషత్ పాఠశాల దిరసంపల్లి ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు కేశవులు తో కలిసి సన్మానించారు. పాఠశాల తరపున దాతలు అయినటువంటి ఆనంద్ గౌడ్ కి, శ్రీకాంత్ రెడ్డి ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. అదే విధంగా పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని విద్యాధికారి వెంకట్ సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు గోపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, హనుమంతు, రమేష్ , చెన్నయ్య ,మహేష్ శ్రీను ,తిరుపతయ్య, రాములు , బుగ్గప్ప తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్థూపం త్యాగాలకు ప్రతిరూపం

## ఎమ్మెల్సీ కోదండరాం, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## జేఏసి ఆద్వర్యంలో అమరవీరుల స్థూపానికి శంకుస్థాపన



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 17): తొలిదశ తెలంగాణ పోరాటంలో అమరుల త్యాగాలు, మలిదశ ఉద్యమంలో పోరాట యోదుల ప్రాణార్పణం తెలంగాణ సాధనకు ప్రదాన కారణాలుగా నిలిచాయని, అమరుల స్థూపం వారి త్యాగాలకు ప్రతిరూపంగా నిలిచిపోతుందని ఎమ్మెల్సీ కోదండరాం, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉద్యమ సంఘాల జేఏసి ఆద్వర్యంలో ఏర్పాటు చేయబోతున్న అమర వీరుల స్థూపానికి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ప్రొఫేసర్ కోదండరాం మాట్లాడుతూ నిజాం రాజును తరిమికొట్టి తెలంగాణను భారతదేశంలో విలీనం చేసిన రోజున షాద్‌నగర్‌లో అమర వీరుల స్థూపం ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ప్రజలు నిరంతర పోరాట యోదులన్నారు. దేశానికి స్వాతంత్ర్య ్యం వచ్చినా నిజాం హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేయకపోవడంతో మరోసారి పోరాటాలు ప్రారంబమయ్యాయని గుర్తుచేశారు. రెండు దశల్లో జరిగిన ఈ పోరాటాల్లో ఎందరో వీరులు ప్రాణత్యాగాలు చేశారన్నారు. ఈ కార్యక్రమానికి ముందుకు వచ్చిన ఉద్యమకారుల జేఏసిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

అమరుల సమాదులపై పునాదులు కట్టారు - ఎమ్మెల్యే అమరవీరుల సమాధులపై అధికారపు పునాదులు కట్టిన గత ప్రభుత్వం కనీసం వారికి చిహ్నంగా ఒక స్థూపాన్ని ఏర్పాటు చేయలేకపోయిందని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఉద్యమకారులు నడుం కట్టకపోతే తెలంగాణ వచ్చేది కాదని, నియోజకవర్గాలలో ఈ కార్యక్రమం చేపడుతున్న సందర్భంగా తోలి నియోజకవర్గం మనది కావడం సంతోషంగా ఉందన్నారు. అమరవీరుల ఆశయాలపై, వారి సమాదులపై గత పాలకులు బోగబాగ్యాలు అనుభవించారన్నారు. మేము కట్టబోయే స్థూపం వారికి జా నోదయం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్అలీఖాన్ బాబర్, రఘు నాయక్, చెంది తిరుపతి రెడ్డి, మహ్మద్‌ఇబ్రాహిం , జేఏసి చైర్మెన్ ఎం జనార్దన్, టిజి శ్రీనివాస్, వైస్ చైర్మెన్ కరుణాకర్, తాలుకా కన్వీనర్ నక్కబాల్‌రాజ్, యాదవ్, సభ్యులు గొర్ల రాము, శ్రీహరి, రామారావు, రఘు, రవి, అర్జున్, కృష్ణయ్య,నర్సింలు, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, అనంతం, బాధేపల్లి సిద్దార్థ, సుధాకర్ రెడ్డి, లక్ష్మయ్య, రవీంద్రనాథ్, ఎంఈవో మనోహర్, మందారం నర్సింలు గౌడ్, నరేందర్ కృష్ణ, శ్రీశైలం, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# చేతి వృత్తి దారులకు ఆరాధ్య దైవం విశ్వకర్మ

## అమీర్ పేట్‌లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

## చేతి వృత్తి దారులకు ఆరాధ్య దైవం విశ్వకర్మ అన్నార

మహేశ్వరం,మేజర్ న్యూస్(సెప్టెంబరు 17) :చేతి వృత్తి దారులకు ఆరాధ్య దైవం విశ్వకర్మయని కమిటీ అధ్యక్షుడు కుమార్ చారి అన్నారు. ఈ సందర్భంగా కుమార్ చారి మాట్లాడుతూ... సృష్టికి పూర్వమే విశ్వకర్మ నిర్గుణకారంలో ఉద్భవించారన్నారు. పంచభూతాలు ఏర్పడకముందే విశ్వకర్మ ఉద్భవించారని శ్రీకృష్ణుడికి ద్వారకను ధర్మరాజుకు ఇంద్ర ప్రస్థను చెందారని గుర్తు చేశారు. అందువల్లనే అన్ని పరిశ్రమలలో విశ్వకర్మ పూజలు విరాటంగా సాగుతాయని చెప్పారు. చేతివృత్తుల వారికి ఆదిదేవుడిగా విశ్వకర్మ పూజలు అందుకుంటున్నాయన్నారు భారత ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించి విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టిందని చెప్పారు.

విశ్వకర్మ జయంతి ఉత్సవాలు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. కావున ప్రతి ఒక్కరు జయంతి ఉత్సవాల్లో పాల్గొని విశ్వకర్మ అనుగ్రహానికి పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మహేశ్వరం మండలం,అమీర్ పేట్ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.భక్తి శ్రద్ధలతో హోమం,పూజా కార్యక్రమాలు నిర్వహించారు.విశ్వకర్మ చరిత్రను వివరించారు. ముక్కోటి దేవతల కంటే ముందే అవతరించిన పుణ్య పురుషుడు భగవాన్ శ్రీ విశ్వకర్మ అని అన్నారు. సకల దేవతలు కొలువైన ఆది దేవాలయాలు అన్నీ కూడా ఆయన నిర్మించినవేనని పురాణాలు చెబుతున్నాయని అన్నారు.

దేవతల గురువైన భగవాన్ విరాట్ విశ్వకర్మ సైన్సు కూడా కనిపెట్టలేని ఎన్నో



అద్భుతమైన కట్టడాలు సృష్టించారని తెలిపారు. ఆయన దేవతలచేత కూడా పూజలు అందుకున్నారన్నారు. చేతి వృత్తి దారులకు ఆరాధ్య దైవం విశ్వకర్మ అన్నారు. సైన్స్ ఇంతగా అభివృద్ధి చెందినప్పటికీ విశ్వకర్మ సృష్టించిన అధ్భుత కట్టడాల నిర్మాణ శైలిని ఇప్పటికీ కనిపెట్టలేక పోయారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం సభ్యులు వెంకటచారి, శేఖర్‌చారి, విజయ్‌కుమార్‌చారి,బాలాచారి కమ్మరి మహేష్,మల్లేష్ చారి,రాజ్ కుమార్ చారి,,వినోద్ చారి, నరేష్ చారి, రాఘ వేందర్‌చారి,శంకర్‌చారి,విశ్వంచారి,సతీష్ చారి,శేఖర్‌చారి ,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు,భజన భక్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలు



కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 17): కేశంపేట మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ యువ నాయకులు వై రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలను బుధవారం కొందుర్గు మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో రవీందర్ యాదవ్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి, అందరికి పంచి పెట్టారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎ శ్రీధర్‌రెడ్డి, జి జగదీశ్వర్ గౌడ్, దర్గా రాంచంద్రయ్య, రెడ్డి నర్సింలు, రాజా రామేశ్వర్ రెడ్డి, ఆకుల మాణయ్య, అబ్దుల్ కలాం, శంకర్ గౌడ్, కారుకొండ యాదగిరి, గూడెం భీమయ్య, ప్రేమ్‌కుమార్, రాంచంద్రయ్య, రెడ్యా నాయక్, బి శ్రీకాంత్ గౌడ్, బి రాములు, వేణుగోపాల్ యాదవ్, వై యాదయ్య, ఎం యాదయ్య, సయ్యద్ వహీద్, జి గణేష్, శ్రీకాంత్, లక్ష్మణ్ నాయక్, కుమార్ గౌడ్, సురేష్, లచ్చయ్య, రాజ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యుల పాలిట ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17)అభాగ్యుల పాలిట ఆపన్న హస్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఆదుకుంటుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్ పూర్ ప్రాంతానికి చెందిన పాండు కు 5 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్ ఓ సి ని అందజేశారు. ఆయనతోపాటు భానుప్రసాద్ కు 60 వేల రూపాయల చెక్కును ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతోమంది అభాగ్యులకు ఆపన్న హస్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, రాజు , గోకరి సురేష్ గౌడ్ ,సంగారెడ్డి, టిల్లు, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంటల నమోదు తప్పనిసరిగా చేసుకోవాలి : ఏడిఏ శోభారాణి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్17) రైతులు తాము పండించిన పంటల నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని ఏడిఏ శోభారాణి అన్నారు. మండలంలోని చింతలపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పంటల నమోదు ప్రక్రియను బుదవారం ఏవో శ్రీనివాస్ గౌడ్ తో కలిసి పరిశీలించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలోని ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడుగుల మండలాల కు చెందిన రైతులు తప్పనిసరిగా సాగు చేసిన పంటల వివరాలను ఆయా మండలాల క్లస్టర్? ఏఈఓ లను సంప్రదించి పంటల నమోదు చేసుకోవాలని ఏ డి ఏ శోభారాణి సూచించారు. రైతులు నమోదు ప్రక్రియను నిర్లక్ష్యం చేస్తే పత్తి ,వరి, కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు కలిగిగె అవకాశం ఉన్నట్లు ఆమె సూచించారు. కావున రైతులు తప్పనిసరిగా పంటల నమోదు ప్రక్రియను వినియోగించుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో విస్తరణ అధికారిని గాయత్రి, రైతులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## మణికొండలో తెలంగాణ విమోచన దినోత్సవం....





మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17)ః తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని బిజెపి నాయకుల ఆద్వర్యంలో మర్రిచెట్టు సర్కిల్ వద్ద జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అంతే కాకుండా భారత ప్రధాని నరేంద్రమోది జన్మదినం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మున్సిపల్ బిజెపి అధ్యక్షులు రవికాంత్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. అంజన్‌గౌడ్ పాల్గొని ప్రారంభించారు. అనంతరం రక్తదాన శిభిరం ఏర్పాటుచేయగా 75 కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ స్వామి, వందన నగేష్, శ్వేతా, రవికాంత్‌రెడ్డి, మాజీ కో అప్షన్ మెంబర్ జొన్నాడ సిద్దప్ప, జోన్నాడ లక్ష్మీ, రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఇందిరా, సంగీత, సరస్వతి, స్రవంతి, బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి జి.వినోద్, ప్రధాన కార్యదర్శి కె. శివరాం రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ సి. బీరప్ప, కోశాధికారి వై. యాదయ్య, వైస్‌ప్రసిడెంట్ వెంకటాచారి, వైస్ ప్రసిడెంట్ మధు, సెక్రటరి రాజేశ్, రేఖ, ఆనంద్‌రావు, కందుల శ్రీనివాస్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు బి. శివకుమార్, శంకర్‌సింగ్, శ్రీనివాస్, దిలిప్‌కక్కడ, కె. శ్రీనివాస్, ఈ. వెంకటేశ్వరరావు, ఎం.గణేష్, జి. కిరణ్, కె. మల్లారెడ్డి, మనోజ్, మధుసూధన్‌రెడ్డి, మనోజ్, బీమ్‌రెడ్డి, ఓదేలుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17): మాడ్గుల మండలం కొర్రతాండ గ్రామపంచాయతికి చెందిన కొర్ర బుజ్జి అనారోగ్యానికి గురై హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందింది. ఈ మేరకు ఆమె కుటుంబానికి ప్రభుత్వం ద్వారా వైద్యఖర్చులు మంజూరుచేయించాలని మాజీ వైస్ ఎంపిపి కొర్ర శంకర్ నాయక్ బాధిత కుటుంబీకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డిని ఆశ్రయించగా స్పందించిన ఆయన కొర్ర బుజ్జితో ముఖ్యమంత్రి సహాయనిధికి దరకాస్తు చేయించారు. ఈమేరకు గోలి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో బాధితురాలికి ప్రభుత్వం మంజూరుచేసిన 27వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బుధవారం హైద్రాబాద్‌లోని తన నివాసంలో మాడ్గుల, తలకొండపల్లి మండలాల పాత్రికేయులు, నాయకులతో కలిసి ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి బాధిత కుటుంబీకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల, తలకొండపల్లి మండలాల పాత్రికేయులు సిరుసవాడ చంద్రశేఖర్ ప్రజాపతి, దర్వ్యల శంకర్, చప్పిడి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణ షీ టీం లక్ష్యం...

● జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మారేపల్లి కేజీబీవీలో షీ టీం అవగాహన సదస్సు ● విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎమ్మార్వో, ఎస్ఐ ● ప్రతి విద్యార్థి బాగ చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకరావాలి ● పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్



పెద్దేముల్ మండల మారేపల్లి కేజీబీవీ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన షీ టీం కార్యక్రమంలో పాల్గోన్న పలు శాఖల అధికారులు

పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17)ః మహిళల రక్షణ సీ టీం లక్ష్యమని పెద్దేముల్ ఎస్ఐ వెంకటేష్ ప్రసాద్ అన్నారు. బుదవారం పెద్దేముల్ మండల మారేపల్లి గ్రామ శివారలో ఉన్న కేజీబీవీ గురుకుల పాఠశాలల్లో వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు తాండూరు సబ్ డివిజన్ షీ టీం అధ్వర్యంలో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహణ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు షీ టీం అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. 100 డైల్, 181 డైల్, సైబర్ క్రైమ్, 1930, గుడ్ బ్యాడ్ టచ్ అలాగే బాల్య వివాహలు, నైతిక విలువలు, జీవితంలో వచ్చె ఒడిదుడుకుల గురించి, జీవితంలో వచ్చె సమస్యలు ఏలా ఎదురుకోవాలి, విద్యా ప్రాముఖ్యతతో పాటు పలు అంశాలపై విద్యార్థులకు అవగాహణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్దేముల్ తహసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్, ఎస్ఐ వేణుకుమార్, మండల విద్యాధికారి నర్సింగ్‌రావులు పాల్గోని మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగ చదివి తల్లి తండ్రులతో పాటు పాఠశాలకు, గురువులకు, మండలానికి మంచి పేరు తీసుకరావాలన్నారు. చదువుకుంటేనే సమాజంలో గుర్తింపు ఉందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు సైబర్ క్రైమ్ మేసాల పట్ల, బ్యాంకింగ్ పట్ల, ఆన్‌లైన్ పట్ల అను క్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థిణీలు ఎక్కడికి వెళ్లిన ఒకరికి ఒకరు తోడుగా వెళ్లడం మంచిదన్నారు. ఒంటరిగా ఎవరు భయటకు వెళ్లరాదని సూచించారు. ప్రతి విద్యార్థి లక్ష్యంగా పెట్టుకోని చదివి ఉన్నత శిఖరాలకు ఎదుగాలన్నారు. చిన్న తనంలో బాల్య వివాహలు చేస్తే ప్రభుత్వం చట్ట పరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, వారికి మద్దతు పలకిన వారిపై కూడ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఎవరైన బాల్య వివాహలు చేస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని, చెప్పిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.13 సంవత్సరాల నుండి 19చ సంవత్సరాల వరకు ప్రతి విద్యార్థి గోల్‌ను ఏర్పాటు చేసుకోని బాగ చదివి ఉన్నత స్థానాలకు ఎదుగాలన్నారు.ప్రతి ఒక్కరు రోడ్డు భధ్రత నియామకాలను తప్పకుండా పాటించాలని, మధ్యం తాగి వహనాలు నడపడం ప్రమాదాలకు దారి తీసుక్తుందన్నారు.సైబర్ క్రైమ్ మోసాలకు ఎవరైన గురైతే 1930 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి పిర్యాదు చేయాలని సూచించారు.మహిళలు, యువతులు ఆపద సమయంలో డయల్ 100, షీటీం 181లకు కాల్ చేసి పోలీస్ సహాయం తీసుకోవాలన్నారు.బాల్య వివాహలకు ఎవరు ప్రోత్సహించరాదన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ గురుకుల పాఠశాల ప్రిన్సిఫాల్ రాజేశ్వరి, తాండూరు సబ్ డివిజన్ షీ టీం ఇన్‌చార్జ్ శేఖర్, హెడ్ కానిస్టేబుల్ బాల్‌రాజ్, పోలీస్‌సిబ్బంది రోజా, కీర్తనతో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గోన్నారు.



**ఉత్తమ ఎమ్మార్వో, ఎంఈఓలకు సన్మారం ...**

పద్రాగష్టు వేడుకల్లో పెద్దేముల్ మండలం నుండి జిల్లా ఉత్తమ అవార్డు పోందిన పెద్దేముల్ తహసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్, పెద్దేముల్ ఎంఈఓ నర్సింగ్‌రావులకు మారేపల్లి కేజీబీవీ తరపున శాలువాలతో ప్రిన్సిఫాల రాజేశ్వరితో పాటు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం చేశారు. వారితో పాటు పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్‌కు కూడ సన్మానం చేశారు. అంతేగాకుండా విద్యార్థుళ ఆధివాసి, పోచమ్మ పాటలు ఎంతో అందంగా కనిపించాయి.

# పెద్దేముల్ మండలంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం





– కార్యాలయాల వద్ద జాతీయ పతాక అవిష్కరణ చేసిన అధికారులు

పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17)ః పెద్దేముల్ మండలంలో బుదవారం మండల అధికారులు ప్రజా పాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఉదయం 7.30 నిమిషాల నుండి 9 గంటల వరకు తహసీల్ధార్, ఎంపీడీఓ,వైద్య, విధ్యా, పోలీస్ స్టేషన్, బాలుర బీసీ వసతి గృహం, ఉపాధి హమి, మండల సమైఖ్య , గ్రామ పంచాయతితో పాటు పలు శాఖల కార్యాలయాల వద్ద సంబందిత అధికారులు జాతీయ పతాక అవిష్కరణ చేశారు. పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ, తహసీల్ధార్ కార్యాలయంలో ఎమ్మార్వో వెంకటేష్ ప్రసాద్, మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి నర్సింగ్‌రావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వేణుకుమార్, మండల సమైఖ్య భవనంలో మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ,ఉపాధి కార్యాలయంలో ఎంపీడీఓ రతన్‌సింగ్, బీసీ బాలుర వసతి గృహంలో నర్సింగ్‌రావు, పెద్దేముల్ గ్రామ పంచాయతి కార్యాలయం వద్ద పంచాయతి కార్యదర్శి లాలప్ప, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ బుచ్చిబాబుతో పాటు పలు కార్యాలయాల వద్ద అధికారులు తీవర్ణ జాతీయ పతాక జెండను అవిష్కరించారు. ఈ సందర్బంగా తహసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్, ఎంపీడీఓ రతన్‌సింగ్, మండల విద్యాధికారి నర్సింగ్ రావులు మాట్లాడుతూ నిజాం నిరంకుశాన్ని ప్రశ్నించి , రజాకరులను ఎదురించి, తమ ప్రాణాలను అర్పించి, తెలంగాణ స్వతంగ్ర సాధనలో అమరులైన వీరులకు వార్లు జోహర్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్ధార్ శ్రీనివాస్, ఉపాధి హమి పోగ్రం అధికారి నర్సిములుతో పాటు రెవెన్యూ, ఉపాధి హమి, మండల సమైఖ్యతో పాటు పలు శాఖల అధికారులు సిబ్బంది పాల్గోన్నారు.





# అత్త బ్యానర్ కోసం వెళ్లి అల్లుడు మృతి

● అత్త, అల్లుడు మృతితో కుటుంబంలో విషాదం



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17)ః** అత్త బ్యానర్ కోసం వెళ్లిన అల్లుడు మృతి చెందిన సంఘటన వికారాబాద్ పట్టణంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని పుల్‌మద్ది గ్రామానికి చెందిన జోగు లక్ష్మమ్మ (55) మహిళా అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. మృతురాలి అల్లుడు నల్ల శ్రీనివాస్ (46) తన అత్త శ్రద్ధాంజలి బ్యానర్ ప్రింట్ చేసుకొని వికారాబాద్ నుండి తన గ్రామానికి బైక్ పై ప్రయాణం అయ్యారు. మార్గ మధ్యలో కేడీ బార్ ముందు రోడ్డుపై ఉన్న గుంతలో బైక్ పడడంతో శ్రీనివాస్ రోడ్డుపై పడ్డారు. ఎదురుగా వచ్చే డీసీఎం వాహనం రోడ్డుపై పడ్డ నల్ల శ్రీనివాస్ పై నుండి వెళ్లడంతో అతను కూడా అక్కడి అక్కడే మృతి చెందాడు. ఒకే గ్రామంలో ఇద్దరు మృతి చెందడంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. మృతి చెందిన శ్రీనివాస్ రైల్వే హోమ్‌గార్డుగా పని చేస్తున్నాడు. అతనికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# ఘనంగా హిందీ దివాస్ వేడుకలు




దోమ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 17)ః జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల దోమ మండల పరిధిలోని ఐనాపూర్ పాఠశాలలో బుధవారం నాడు హిందీ దివాస్ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్, వ్యాసరచన పోటీ, క్విజ్ కాంపిటీషన్ వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబు చంద్ మాట్లాడుతూ హిందీ భాష ప్రాముఖ్యత గురించి తెలిపారు. పాఠశాల హిందీ ఉపాధ్యాయులు నైముద్దీన్ పాఠశాల విద్యార్థులకు 5000 రూపాయల విలువ గల పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ మున్సిపల్‌లో ప్రజా పాలన దినోత్సవం

● జెండాను ఆవిష్కరించిన మున్సిపల్ కమీషనర్ జాకిర్ అహ్మద్




ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు

**వికారాబాద్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 17)ః** వికారాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా కార్యాలయం వద్ద కమిషనర్ జాకీర్ అహ్మద్ జాతీయ జెండాను ఎగురవేశారు. స్వచ్ఛోత్సవం లో బాగాంగా మున్సిపల్ కార్యాలయం నుండి రైల్వే స్టేషన్ రోడ్డు మరియు బస్ స్టేషన్ రోడ్ లలో ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఈ రాకేష్ రెడ్డి, మేనేజర్ విట్టల్, టిపిఓ వేణు గోపాల్, ఏఈ అనిల్ కుమార్, టీఎంసీ వెంకటేష్ , శానిటరీ ఇన్స్పెక్టర్ యేసు దాసు, పర్యావరణ ఇంజనీర్ శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఆర్ఆర్ బాధిత రైతులకు అండగా ఉంటాం...

**- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ - రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్‌ను ఫోన్‌లో కోరిన కేటీఆర్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17): రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ ఆర్ ఆర్) భూసేకరణలో అలైన్మెంట్ మార్పు వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నవికారాబాద్ రైతులకు పూర్తి అండగా ఉంటామని బీఆర్ఎస్‌వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారు. వికారాబాద్ కు చెందిన రైతుల బృందం మంగళవారం తెలంగాణ భవన్ లోకేటీఆర్ ను కలిసి తమ సమస్యలను వివరించింది. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ, భూసేకరణలో ప్రభుత్వం ఎందుకు తీసుకుంటుందో, ఎంత తీసుకుంటుందో స్పష్టంగాచెప్పాలని, చట్టప్రకారం వ్యవహరించాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వం ఇష్టానుసారంగా భూములు లాక్కుంటే ఊరుకోబోమని స్పష్టం చేశారు. రైతుల ఆందోళనలపై స్పందించిన కేటీఆర్ మాట్లాడుతూ..., భూసేకరణ చట్టం ప్రకారం ప్రతి భూమి కోల్పోతున్న రైతుకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అవసరమైతే వారి తరపున న్యాయ పోరాటం కూడా చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూములను వదిలి తమవారి భూములను కాపాడుకునేందుకు ఇతర రైతులపై భారాన్ని మోపుతోందని ఆరోపించారు. గతంలో ఔటర్‌రింగ్ రోడ్ విషయంలో కూడా ఇలాంటి రాజకీయ ప్రయోజనాలునెరపిందని గుర్తుచేశారు. రింగ్ రోడ్డును సాధ్యమైనంతవరకుప్రభుత్వ భూముల మీదుగా తీసుకువెళ్లాలని, పేదల భూములకు నష్టం జరగకుండా చూడాలని కేటీఆర్ సూచించారు. అవసరమైతే స్థానిక శాసనసభ్యులతో కలిసిస్పీకర్‌తో కూడా మాట్లాడతానని తెలిపారు. ఈ విషయంలోపార్టీ రాజకీయాలు లేవని,తెలంగాణ బాగుండాలని, ప్రజలు బాగుండాలనే ఉద్దేశంతోనే మేము రైతులకు అండగా ఉంటామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలు కలిసికట్టుగా రీజనల్ రింగ్ రోడ్ భూసేకరణ సమస్య పరిష్కారానికి ముందుకు రావాలి అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వికారాబాద్ జిల్లామాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్,నరేందర్ రెడ్డి, బీసీకమిషన్ మాజీ సభ్యుడు శుభ ప్రద్ పటేల్, రాష్ట్ర నాయకులుకార్తీక్ రెడ్డి, నాయకులు గోపాల్, అనంత్ రెడ్డి, మేక చంద్రశేఖర్‌రెడ్డి తో పాటు బాధిత రైతులు పాల్గొన్నారు.

## నిజాం పాలన విముక్తితోనే తెలంగాణలో ప్రజాస్వామ్య పాలనకు బాటలు

**– మార్కెట్ చైర్ పర్సన్ గీత నరసింహ**





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17) నిజాం నిరంకుశ పాలన విముక్తితోనే తెలంగాణలో ప్రజాస్వామ్య పాలనకు బాటలు పడ్డాయని మార్కెట్ చైర్ పర్సన్ గీత నరసింహ చెప్పారు. ప్రజా పాలన దినోత్సవం ను పురస్కరించుకొని బుధవారం ఆమనగల్లు మార్కెట్ యార్డులో చైర్ పర్సన్ గీత, ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో కుసుమ మాధురి, తహసిల్దార్, మున్సిపల్ కార్యాలయాలతో పాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్ పర్సన్ గీత మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో ఉన్న హైదరాబాద్ రాష్ట్రాన్ని 1948 సెప్టెంబర్ 17న భారత కాంగ్రెస్ ప్రభుత్వం ఆపరేషన్ పోలో ద్వారా నిజాం పాలనకు విముక్తి పలికి సువిశాలమైన భారతదేశంలో రాష్ట్రాన్ని విలీనం చేసిందని చెప్పారు. ఆ రోజే తెలంగాణ ప్రజలు నిజమైన స్వేచ్ఛను పొంది ప్రజాస్వామ్య హక్కులను అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పాలన జరిగే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని గీత తెలిపారు. కార్యక్రమాలలో మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు శ్రీశైలం, అజీమ్, నాయకులు మంగ్లీ రాములు, జగన్, మానయ్య, కృష్ణ నాయక్, శ్రీకాంత్, కండే భాస్కర్, విజయ రాథోడ్, ఫరీద్, మహేష్, ఎంపీఓ వినోద, మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిజాం నిరంకుశ పాలనను అణివేచిన దినం

**▶▶ బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారీ ▶▶ ప్రధానమంత్రి జన్మదినం పురస్కరించుకుని రక్తదాన శిభిరం**





కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 17): నిజాం నిరంకుశ పాలన అణిచివేచినదినం తెలంగాణ రాష్ట్రానికి విముక్తి కలిగించి దినంగా సెప్టెంబర్ 17 ను జరుపుకుంటామని రాష్ట్ర బీజేపీ నాయకులు తల్లోజు అచారీ, మాజీ శాసన సభ్యులు గువ్వల బాల్ రాజ్, రంగారెడ్డిజిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి, నియోజకవర్గం ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డిలు అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకుని బుధవారం మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాకం ఆవిష్కరించారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోడి జన్మదినం పురస్కరించుకుని రక్తదానం శిభిరం నిర్వహించారు. కార్యక్రమంలో తేరేటి లక్ష్మణ్, సాధ మల్లారెడ్డి, కొంతం జంగారెడ్డి, మాజీ ఎంపీపీ మంద జ్యోతిపాండు, పున్న భిక్షపతి, నల్లబోలు నర్సింహ రెడ్డి, ఎగ్గిడి సత్తయ్య, గౌర ప్రభాకర్, చిలుకల రఘునందన్, బక్క మల్లేష్, అచ్చన పాండు, గంగుల కృష్ణారెడ్డి, దేశం సత్తిరెడ్డి, అంబటి యాదగిరి,సోమరాజు వెంటకేష్,ఇంద్రకంటి రవిందర్ గౌడ్, అచ్చన సురేష్, కళ్లెం సుధాకర్‌రెడ్డి, మామిళ్ల ప్రవీణ్, చెన్నారెడ్డి, వరుణ్,అమరేందర్ సాగర్, తాళ్ల నరేందర్,నవీన్, నర్సింహ, పాండు, మోహన్, నరేందర్ గౌడ్, కృష్ణ,అనిల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

★నేదునూరులో బూత్ అధ్యక్షులుపడమటి మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాకం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాసన్నగారి వెంకట్‌రెడ్డి, సోమరాజు వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు ఇంద్రకంటి రవిందర్ గౌడ్, బూత్ అధ్యక్షులు యాదగిరి, యువమోర్చ జిల్లా కార్యదర్శి వరుణ్, ప్రవీణ్ యాదవ్, అంజిరెడ్డి, హన్మంత్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీశైలం రెడ్డి, యాదయ్య,వీరస్వామి గౌడ్, బుచ్చయ్య గౌడ్, వంశీదర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, నల్లి లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పాలన దినోత్సవంలో పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**- స్పీకర్‌తో కలిసి పాల్గొన్న బుయ్యని**



తాండూరు,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17): జిల్లా కేంద్రమైన వికారాబాద్‌లోని కలెక్టర్ కార్యాలయంలో బుధవారం నాడు జరిగిన ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్ పి నారాయణ రెడ్డి, తదితరులతో కలిసి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రజా పాలన దినోత్సవం, అభివృద్ధి, తదితర అంశాల గురించి చక్కగా మాట్లాడారు.

## వికారాబాద్‌లో సుడిగాలి పర్యటన చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17): రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం వికారాబాద్ పట్టణంలో సుడిగాలి పర్యటన చేశారు. పట్టణంలో జరిగిన పలు కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఆయన వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం వికారాబాద్ జనరల్ ఆస్పత్రిలో స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ఆయన ప్రారంభించారు.

ముందుగా ఎన్టీఆర్ చౌరస్తా ఆధునికీకరణ పనులను పరిశీలించారు. తదుపరి జిల్లా కేంద్రంలోని ఏరియా హాస్పిటల్ సివిల్ మరమ్మతులను, వసతులను పరిశీలించారు. అనంతరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఆయన వెంట తాండూరు, పరిగి శాసనసభ్యులు బి. మనోహర్ రెడ్డి, టి. రాంమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాడ్గులలో ఘనంగా విశ్వకర్మ జయంతి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17): మాడ్గుల మండల కేంద్రంతో పాటు ఇర్విన్ గ్రామంలో బుధవారం విశ్వకర్మ యువజన సంఘం అధ్యక్షులు, బిజెపి నాయకులు ఇర్వింటీ భూపేష్ చారి ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్ చారి విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించగా బిజెపి మండల కమిటి ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ 76వ జన్మదినం, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు దండు శ్రీనివాస్‌గౌడ్, బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు తుమ్మేటి వెంకట్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మట్ట వెంకటేష్ గౌడ్, మండలపార్టీ అధ్యక్షులు పెద్దయ్యయాదవ్ తదితరులు హాజరై ప్రధాని నరేంద్రమోది జన్మదిన కేక్‌ను కట్‌చేసి ప్రజలు, పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు శివరాం రెడ్డి ,పేర్ల హరీష్ రెడ్డి, దామర్ల అశోక్, మాదాసు వెంకటయ్యగౌడ్, ఇరువెంటి శివచారి, ఆదిమల్ల గిరి, ఈర్లపల్లి మధు , విశ్వకర్మ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

● మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా చొరవతో ఎంపీ నిధులతో మంచినీటి బోరు ఏర్పాటు



వికారాబాద్ డెస్క్ ,మేజర్ న్యూస్(సెప్టెంబర్ 17): మండల కేంద్రంలో మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడం ద్వారా గ్రామంలో చాలా మంది త్రాగునీటి గురించి ఇబ్బందులు పడి పంటపొలాల దగ్గర నుండి ట్రాక్టర్ల ద్వారా నీరు కూడా తీసుకురావడం అంటూ జరిగింది. ఇక్కడున్న కార్యకర్తలు మాజీ ఎంపీపీ దృష్టికి తీసుకొచ్చిన వెంటనే అవసరం ఉన్నచోట మీరు నాకు స్థలాన్ని చెప్పండి. ఎంపీ నిధుల నుండి యాలాల గ్రామంలో నీటి సమస్య ఉండడంతో బోరు మంజూరు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా, బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు శివ కుమార్ కొబ్బరికాయ కొట్టి బోర్వెల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... తమ మంచినీటి సమస్యను తీర్చడానికి కృషి చేసిన మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి తన పరిధిలోని నిధులను కేటాయించిన ఎంపీ కొండాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ మండల అధ్యక్షులు శివకుమార్ ఆధ్వర్యంలో చేవెళ్ల ఎంపీ నిధుల నుంచి బోరింగ్ ఏర్పాటు చేశారు, యాలాల కేంద్రనికి గ్రామ సమస్యలు ఉంటే మాజీ ఎంపీపీ బీజేపీ మండల అధ్యక్షులు శివకుమార్ దృష్టికి తీసుకువచ్చినట్లయితే సమస్యను పరిష్కరించేందుకు అవకాశం ఉంటుంది అన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా యాలాల కేంద్రంలో త్రాగునీటి సమస్య ఉన్నదున చేవెళ్ల ఎంపీ నిధులతో ఏర్పాటు చేశారు. బిజెపి పార్టీ పిలుపు మేరకు వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అని ఏర్పాట్లు పూర్తి చేశారు. దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా తాండూర్ పట్టణంలో ప్రధాన ఆలయాలలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్, వికారాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్ బాలేశ్వర్ గుప్తా మాట్లాడుతూ... మన దేశ ప్రధానమంత్రి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. దేశ పౌరుడు తలెత్తుకునే విధంగా ప్రపంచ దేశాలలో సైతం భారతీయుడి ప్రతిభను గుర్తించే విధంగా అహర్నిశలు కృషి చేసిన మహానుభావుడు అని కొనియాడారు. హిందువులకే కాక ముస్లింలకు కూడా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశ ఖ్యాతి కీర్తిని చాటి చెప్పిన వ్యక్తి అని అన్నారు జిల్లాలో వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలను జన్మదిన సందర్భంగా నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ గౌడ్, సాయిరెడ్డీ ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రమ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

నాగారం పురపాలక సంఘంలో ప్రత్యేక కార్యక్రమాలు




కీసర,మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 17):

దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం, తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంను పురస్కరించుకొని నాగారం పురపాలక సంఘంలో వైభవంగా జరిగాయి. పురపాలక సంఘంలో శుభ్రత, ప్రజాపాలనపై వివిధ ప్రత్యేక కార్యక్రమాలు బుధవారం నిర్వహించబడ్డాయి. ఈ మేరకు నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి కార్యాలయం ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసి, స్వచ్ఛత ప్రతిజ్ఞను పురపాలక సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మరియు యువతతో కలిసి పఠించారు. తదనంతరం పట్టణంలోని ప్రధాన వీధులలో స్వచ్ఛత ర్యాలీ నిర్వహించి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ "పరిశుభ్రత మన బాధ్యత మాత్రమే కాదు, మన సంస్కృతిలో కూడా ఒక ముఖ్య భాగం. ప్రతి పౌరుడు పరిశుభ్రతకు కట్టుబడి ఉంటేనే ఆరోగ్యం, అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు.

పట్టణంలోని రోడ్లు, పార్కులు, ప్రభుత్వ భవనాల పరిసరాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి చెత్త తొలగింపు, శుభ్రత చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ సంతోష్ కుమార్, మేనేజర్ సురేష్ రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ నాగేశ్వరరావు, టౌన్ ప్లానింగ్ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ బి. శ్రవణ్ కుమార్ సహా మున్సిపాలిటీ సిబ్బంది, గ్రామస్తులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం విశ్వకర్మ జయంతిని అధికారికంగా గుర్తించాలి

● విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సురేందర్ బాబు

● వికారాబాద్‌లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17)ః వికారాబాద్ జిల్లా కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం వికారాబాద్ ఆధ్వర్యంలో బుధవారం విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వబ్రాహ్మణులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విరాట్ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం గంగవరం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విశ్వకర్మ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సురేందర్ బాబు మాట్లాడుతూ... సృష్టికి ముందే విరాట్ విశ్వకర్మ ఆవిర్భవించారని, సమాజానికి అవసరమైన వివిధ కులవృత్తులను ఆయన సృష్టించారని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం విశ్వకర్మ జయంతిని అధికారికంగా గుర్తించి కార్మిక దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేవలం చేతివృత్తులపైనే ఆధారపడి జీవిస్తున్న విశ్వబ్రాహ్మణులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు సురేందర్ బాబు, ఉపాధ్యక్షుడు నరహరి చారి, కోశాధికారి రవీంద్ర చారి, నవీన్ చారి, శ్రీనివాస్ చారి, మాజీ అధ్యక్షులు అంది అల్వాల్ బాల్ రాజ్ చారి, నాగభూషణం చారి, చేపూరి అశోక్ చారి, బళ్లారి శ్రీనివాస్ చారి, ఏ వెంకటేష్ చారి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కంకణాల మహేశ్వరి ప్రకాష్ చారి, కరణం కిషోర్, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తాండూరులో ఘనంగా జరుపుకున్న

# విమోచన దినోత్సవం వేడుకలు....

● పలు చోట్ల జాతీయ పతాకాలు ఎగురవేసిన అధికారులు



తాండూరు, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 17):తాండూరు పట్టణంలో బుధవారం నాడు వివిధ ప్రభుత్వ కార్యాలయాల తో పాటు వివిధ చోట్ల జాతీయ జెండాలను ఆవిష్కరణ చేసి, తెలంగాణ విమోచన దినోత్సవం ను ఘనంగా జరుపుకున్నారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల దగ్గర ఆయా శాఖ ల అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం దగ్గర మున్సిపల్ కమిషనర్ యాదగిరి, మార్కెట్ కమిటీ కార్యాలయం దగ్గర మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, లు జాతీయ పతాకన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలల్లో పలువురు అధికారులు, మాజీ కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.



భారతీయ జనతా పార్టీ కీసర గ్రామ శాఖ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ 75వ పుట్టిన రోజు పురస్కరించు కుని కీసర ప్రభుత్వ హాస్పటల్ లో గర్భిణులకు పండ్లు పంపిణీ చేయడం చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యురాలు మనుజా రెడ్డి, మెట్టు మహేంద్ర సీనియర్ నాయకులు, కొలిమిచేలిమి కృష్ణ, కిసాన్ మోర్చ జనరల్ సెక్రటరీ పాల్గొన్నారు..... **కీసర, మేజర్ న్యూస్:**

# కీసర పీహెచ్‌సీలో 3 సాధారణ ప్రసవాలు

● తల్లులు-శిశువులు ఆరోగ్యంగా అత్యవసరమైనప్పుడే సిజేరియన్ : డాక్టర్.మనూజ రెడ్డి



**కీసర, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17):** కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూడు సాధారణ ప్రసవాలు విజయవంతంగా జరిగాయి. ప్రసవాల అనంతరం తల్లులు, శిశువులు అంతా ఆరోగ్యంగా ఉన్నారు అని వైద్యులు తెలిపారు.

ఈ సందర్భంగా కీసర పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ కె. మనూజ రెడ్డి మాట్లాడుతూ, "మూడు ప్రసవాలు సజావుగా జరిగాయి. తల్లులు, శిశువులు సురక్షితంగా ఉన్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించడం మా ప్రధాన లక్ష్యం. అత్యవసరమైనప్పుడు మాత్రమే సిజేరియన్ ప్రసవాలు చేపడతాం. ప్రసవాల అనంతరం తల్లులు, శిశువుల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోంది" అని వివరించారు.

# విశ్వకర్మ చేతి వృత్తులకు ఆరాధ్య దైవం

– జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు వస్పుల జంగయ్య





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17) విశ్వకర్మ చేతివృత్తుల వారికి ఆరాధ్య దైవం అని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు వస్పుల జంగయ్య చెప్పారు. విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని బుధవారం విశ్వబ్రాహ్మణ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ముక్కోటి దేవతలకు ఆది గురువు, సకల సృష్టికి ఆది పురుషుడు విశ్వకర్మ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు జంగయ్య ను సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కాసోజు రాము,బ్రహ్మం, రామాచారి, శేఖర్, శ్రీను, పురుషోత్తం, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17) : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని సత్తా చాటాలని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. బుధవారం బిజెపి పార్టీలో చేరి తొలిసారిగా తన నియోజకవర్గమైన అచ్చంపేటకు వెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలోని ఆమనగల్లు మండల కేంద్రాలలో గువ్వల బాలరాజు కు జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా పట్టణ కేంద్రంలో ఆచారితో కలిసి కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని త్వరలో జరగనున్న ఎన్నికల్లో బిజెపి తన సత్తాను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కండే హరిప్రసాద్, దుర్గయ్య, గోరేటి నరసింహ, శేఖర్, లక్ష్మణ్, విక్రం రెడ్డి, రవి రాథోడ్, కేకే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన నార్సింగి కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17)ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా నార్సింగి మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన నార్సింగి మున్సిపాలిటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి.అనంతరం స్వచ్ఛత హి సేవ గోడపత్రికలను అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయ కులు, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలి

–మండల వ్యవసాయాధికారి శంకర్‌లాల్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17): ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి శంకర్‌లాల్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కుమ్మెర, చేవెళ్లలో నిర్వహిస్తున్న పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులు సాగు చేసిన పంటను విధిగా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. పంట నమోదు ఆధారంగానే ప్రభుత్వం పంట కొనుగోలు, పంట నష్టపరిహారం, రైతుభరోసా వంటి పథకాలు అందుతాయన్నారు. గ్రామాలోని రైతులు వ్యవసాయ విస్తరణాధికారులను సంప్రదించి సర్వే నెంబర్ల ఆధారంగా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం రైతులు సాగు చేసిన పంట పొలాలను సందర్శించి చీడ,పీడలకు సంబంధించి యాజమాన పద్ధతులను వివరించారు. ఈకార్యక్రమంలో ఏఈవోలు బాలకోటేశ్వర్‌రావు, మౌనిక, రైతులు తదితరులు ఉన్నారు.

# చేవెళ్లలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17): ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కృష్ణయ్య, చేవెళ్ల సొసైటి కార్యాలయంలో చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో హిమబింధు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ కాంచనలత జాతీయ జెండా ఎగరవేసి ప్రజాపాలన దినోత్సవం ఘనంగా జరిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన వారి త్యాగాల ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నామన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతావెంకట్‌రెడ్డి, డైరెక్టర్లు కె.ప్రతాప్‌రెడ్డి, పైండ్ల మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచులు వెంకటేశంగుప్తా, మోహన్‌రెడ్డి, జహంగీర్, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ ఉపసర్పంచులు టేకులపల్లి శ్రీనివాస్, గంగి యాదయ్య, సొసైటి కార్యదర్శి వెంకటయ్య, మున్సిపల్ సిబ్బంది, నాయకులు తదితరులు ఉన్నారు.

# దేశ ప్రధాని జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు మహేష్ యాదవ్



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17)దేశ ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినం సందర్భంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు కొండె.మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో వెస్టెండ్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరంలో యువకులు, బీజేపీ నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా ఒక మంచి పని చేయాలని అనుకున్నామని అన్నారు. ఎంతోమంది ప్రాణాలను కాపాడే రక్తదానం చేయాలని తమ నాయకులు సూచించడంతో. వారి సూచనల మేరకు మంగళవారం ప్రధాని జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని వెల్లడించారు. నిమ్స్ ఆసుపత్రికి తమ రక్తాన్ని దానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పి ఎస్. మల్లారెడ్డి, నరేష్ యాదవ్, శేఖర్ ముదిరాజ్,గోపి గౌడ్,ప్రశాంత్ నాయక్, పావన్ సాయి, భువనేశ్వరి, శివలీల,ప్రదీప్ గౌడ్, భాగ్యలక్ష్మి,అభినయ్ గౌడ్,గోపాల్,భగవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపాలన అధికారులకు సన్మానం



కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17): కేశంపేట మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల నూతనంగా విధుల్లో చేరిన గ్రామపాలన అధికారులను బుధవారం మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. అధికారులు గ్రామాల్లోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ అజం అలీ, మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, నాయకులు శ్రావణ్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రవీందర్‌యాదవ్‌కు జన్మదిన వేడుకలు



కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17): కేశంపేట మాజీ ఎంపిపి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై.రవీందర్‌యాదవ్ జన్మదిన వేడుకలను బుధవారం బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. మండలంలోని బీఆర్ఎస్ నాయకులు రవీందర్‌యాదవ్‌ను కలిసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి కేక్‌ను కట్ చేశారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. రవీందర్‌యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ ఎంపీపీ వైస్‌చైర్మెన్ లక్ష్మీనారాయణగౌడ్, కొత్తపేట పీఏసీఎస్ చైర్మెన్ జగదీశ్వర్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, నాయకులు నవీన్‌కుమార్, ప్రేమ్‌కుమార్‌గౌడ్, జగన్‌మోహన్‌రెడ్డి, ధశరథ్‌లతో పాటు పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేశంపేట తాసీల్దార్‌గా రాజేందర్‌రెడ్డి



కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17): కేశంపేట మండల తాసీల్దార్‌గా రాజేందర్‌రెడ్డి బుధవారం భాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ తాసీల్దార్‌గా పనిచేసిన అజం అలీ కొందుర్గు మండలానికి బదిలీపై వెళ్ళారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో హెచ్ సెక్షన్ సూపరిండెంట్‌గా పనిచేసిన రాజేందర్‌రెడ్డిని అధికారులు కేశంపేట తాసీల్దార్‌గా నియమించారు. భాధ్యతలు స్వీకరించిన రాజేందర్‌రెడ్డి మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కార్యాలయ సిబ్బందిని పరిచయం చేసుకున్నారు.

# వైఆర్‌జి కేర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17): వైఆర్‌జి కేర్ స్వచ్ఛంద సంస్థ లింక్ వర్కర్స్ స్కీం ప్రాజెక్టు ఆధ్వర్యంలో చేవెళ్లలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 105మందికి వైద్య పరీక్షలు ఐసీటీసీ కౌన్సిలర్ ప్రతాప్‌రెడ్డి, జిల్లా దిశ అధికారి రమేష్ మాట్లాడుతూ.... ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో వైఆర్‌జి కేర్ స్వచ్ఛంద సంస్థ లింక్ వర్కర్స్ స్కీం రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ రాంరెడ్డి, సూపర్‌వైజర్ బి.రాములు, లింక్ వర్కర్స్ అనిత, సునీత, ఆశ వర్కర్లు తదితరులు ఉన్నారు.

# కుల్కచర్లలో ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడి జన్మదిన వేడుకలు

- అట్టహాసంగా ప్రారంభించిన బిజెపి శ్రేణులు...
- ఎలాంటి ఆర్భాటాలు లేకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు చికిత్సలు
- రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మరిన్ని సేవలు
- కుల్కచర్ల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్...



వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రవేశపెట్టిన స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ ప్రోగ్రాం వివిధ మండలాల నుంచి వచ్చిన పేషెంట్లతో ఘనంగా జరిగిందని కుల్కచర్ల మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మోడీ జన్మదినం సందర్భంగా ఏర్పాటుచేసిన హెల్త్ క్యాంపుకు 250 మంది మహిళలు డాక్టర్ సరిత గైనకాలజిస్ట్ ఆధ్వర్యంలో స్క్రినింగ్ చేసామని క్యాంపు క్యాంపు విజయవంతంగా పూర్తయిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పేదలకు అన్ని విధాల ఆరోగ్య సమస్యలకు ఈ విధంగా పరిష్కారం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం జరిగిన హెల్త్ క్యాంపులో 18 మందికి రక్తహీనత ఐదుగురు మహిళలకు పిసిఓడి ఇద్దరు మహిళలకు మానసిక చికిత్స అవసరమని గుర్తించి వారిని తాండూరు ఆరోగ్య కేంద్రానికి పంపించడం తిరిగి 20వ తేదీన జనరల్ మెడిసిన్, రక్త పోటు, మధుమేహం, థైరాయిడ్, టీబి సంబంధ సమస్యలు ఉన్నవారికి చికిత్స చేయబడుతుందని, 24వ తేదీన సైకియాట్రి, మానసిక సమస్యలు, డిప్రెషన్ వివిధ సమస్యలకు చికిత్స చేయబడుతుందని తెలిపారు. 27న పీడియాట్రిక్స్ చిన్నపిల్లలు పోషకాహార లోపాలు పెరుగుదల బరువు తక్కువ వంటి సమస్యలకు ఉన్నవారు రావలసిందిగా తెలిపారు. అక్టోబర్ 1న దంతాలకు సంబంధించిన సమస్యలు ఉన్నవారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలని ఆయన తెలిపారు. పై సమస్యలకు చికిత్స తో పాటు మందులు కూడా అందజేయబడతాయని ఈ హెల్త్ క్యాంపును మండల పరిధిలో ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో రామకృష్ణ నాయక్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద రావు, డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసని భీమ్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, కుల్కచర్ల ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఊరూర ప్రజా పాలన దినోత్సవం

## – జాతీయ పతాక అవిష్కరణ చేసిన అధికారులు



పెద్దేముల్ గ్రామ పంచాయతి కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న కార్యదర్శి లాలప్ప

**పెద్దేముల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17):** పెద్దేముల్ మండలంలోని మంబాపూర్, రుద్రారం, బుద్దారం, కొండాపూర్, మదనంతపూర్, గాజీపూర్, కందనెల్లి, మారేపల్లి, నాగులపల్లి, జనగాం,ఆత్కూర్, తట్టెపల్లి, అడ్కిచెర్ల, పాషాపూర్, జైరాంతండాతో పాటు పలు గ్రామాలల్లో బుదవారం ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఆయా గ్రామాల పంచాయతి కార్యదర్శులు జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా యువనాయకుడు రుద్రారం మైపాల్‌రెడ్డి, నాయకులు ఎల్లారెడ్డి, విద్యాసాగర్, ప్రవీన్‌కుమార్, నర్సిములు,శోభరాణి, రియాజ్, గోపాల్ సర్వేశ్వరంతో పాటు మాజీ సర్పంచ్, మాజీ ఉప సర్పంచ్ , మాజీ వార్డు సభ్యులతో పాటు పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్‌లు, ఆయలు తదితరులు పాల్గొన్నారు.



రుద్రారంలో పాఠశాల వద్ద జెండా ఎగురవేస్తున్న దృశ్యం



మంబాపూర్ జీపీ వద్ద జెండా ఎగురవేస్తున్న దృశ్యం

# విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి : ఎస్ఐ వసంత్ జాదవ్





**దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17):** గ్రామీణ ప్రాంతా యువతి యువకులు విద్యార్థులుపాఠశాలలో చదువుకునే విద్యార్థులు డ్రగ్స్, గంజాయితో పాటు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ వసంతాజాదవ్ తెలిపారు. బుధవారం దోమ మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ పాఠశాలలో ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులుగౌడ్ ఆద్వర్యంలో షీటీం ఇంచార్జి నర్సింహులు విద్యార్థులకు చట్టాలపై అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎస్ఐ విద్యార్థులను ఉద్దేశించి, సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులపై మాట్లాడారు.

విద్యార్థులు డ్రగ్స్ రహిత సమాజం దిశగా ముందుకు సాగాలన్నారు. గ్రామాలతో పాటు పట్టణ కేంద్రాల్లో మహిళలపై ఎక్కువగా గంజాయి, డ్రగ్స్ యువత దాడులకు పాల్పడుతున్నారని. మహిళలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలపై ఎలాంటి దాడులు జరిగిన 100, 181కు కాల్ చేయాలన్నారు. సమాజంలో జరుగుతున్న నేరాలు, బాల్య వివాహాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మానవ అక్రమ రవాణా. మధ్యపాన నిషేధాన్ని పూర్తి స్థాయిలో కట్టడి చేయాలన్నారు. బ్యాంకింగ్ అన్లైన్ మోసాల పట్ల అప్రమత్తత అవసరమన్నారు. సైబర్ క్రైమ్లో ఎలాంటి మోసాలు జరిగిన 1990కి కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీటీం సభ్యులు బి. సావిత్రి,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు.....





**వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 17):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం సర్కులర్ జారీ చేసింది. అందులో భాగంగా బుధవారం తాండూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విశ్వప్రసాద్ జాతీయ జెండాను ఎగరవేశారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ తారా సింగ్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఏటీవో కార్యాలయంలో ఏటిఓ వెంకట్రావు, ఎంఈఓ కార్యాలయం ఆవరణలో ఎంఈఓ వెంకటయ్య గౌడ్, ఐ సి డి ఎస్ కార్యాలయంలో ఏ సిడిపిఓ శ్రీలక్ష్మి ,ఐకెపి కార్యాలయంలో ఏపీఎం ఉపాధి హామీ కార్యాలయంలో ఎంపీడీవో జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్లోగాన్స్ వినిపించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో కార్మికుడు మృతి



కీసర,మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 17): ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి ఓ ప్లంబర్ కార్మికుడు బ్రెయిన్ డెడ్ అయి మరణించిన సంఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించి కీసర పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒడిశా రాష్ట్రానికి చెందిన రుద్ర కుమార్ దాస్ (20) గత పదిరోజుల క్రితం హైదరాబాద్ కి విచ్చేసి అహ్మద్ గూడ ఇందిరమ్మ కాలనీలో పరిచయస్థుడు శంకర్ సంసాన్‌తో ఉంటున్నాడు. వారి కలసి ప్లంబింగ్ పని చేసుకుంటు జీవనం సాగిస్తున్నారు. రోజులాగే వారు బుధవారం యాద్గార్ పల్లి గ్రామంలో ఓ ఇంటిలో ప్లంబర్ పనులు ఉండటంతో రుద్ర కుమార్ దాస్ డ్రైలింగ్ పని చేస్తూ ఒక్కసారిగా మిషన్ విద్యుత్ వైరు తగిలి స్పృహతప్పి ఆపస్మారక స్థితిలోకి పోయాడు. గమనించిన తోటి కార్మికులు వైద్య చికిత్సల నిమిత్తం నగరంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా బ్రెన్ డెడ్ అయి అతను మరణించినట్లు ఆసుపత్రి వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు కీసర పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## తాండూరులో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం....

- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి



**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్( సెప్టెంబర్ 17):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బిఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా బుధవారం తాండూరు మండల పరిధిలోని కోట బాస్ పల్లి గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకుని జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఎంతో మంది ఉద్యమకారుల విద్యార్థుల ప్రాణ త్యాగమే గుర్తు చేశారు. అలాంటి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం నిర్వహించడం విడ్డూరమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకట్రాంరెడ్డి, సురేందర్ రెడ్డి, మొగులప్ప, నాగార్జున, గ్రామ యువకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఆర్ కొత్త అలైన్‌మెంట్‌ను మార్చాలని రైతుల ఆందోళన

- అన్నెబోయిన్‌పల్లి గేట్ వద్ద సాగర్ హైవేపై రైతుల ఆందోళనకు అఖిలపక్ష నాయకుల మద్ధతు
- రైతుల ఆందోళన నేపథ్యంలోఇబ్రహీంపట్నం ఏసిపి ఆధ్వర్యంలో పోలీసుల మోహరింపు
- రహదారి దిగ్బంధానికి యత్నించిన రైతులు, అఖిలపక్ష నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తరలింపు







మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17): రీజనల్ రింగ్‌రోడ్డు కొత్త అలైన్‌మెంట్‌తో మాకు ఉన్న కొద్దిపాటి భూములు కోల్పోయి మా కుటుంబాలు రోడ్డునపడుతామని, ప్రభుత్వం తక్షణమే త్రిబుల్ ఆర్ కొత్త అలైన్‌మెంట్‌ను మార్చాలని డిమాండ్ చేస్తూ బుధవారం మాడ్గుల మండలం అన్నెబోయిన్‌పల్లి గేట్ ఎదుట హైద్రాబాద్ - నాగార్జున సాగర్ ప్రధాన రహదారిపై త్రిబుల్ భూనిర్వాసిత రైతులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. రైతుల ఆందోళనకు మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి, బిఆర్‌ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులతో పాటు వివిధ పార్టీలతో కూడిన అఖిలపక్షం నాయకులు మద్ధతు పలుకడంతో ప్రధాన రహదారిపై కొద్దిసేపు రాకపోకలు స్థంభించిపోయాయి. అంతకుముందు రైతుల ఆందోళన నేపథ్యంలో ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు , మాడ్గుల సి.ఐ వేణుగోపాల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోలీసు బలగాలు అన్నెబోయిన్‌పల్లి గేట్ వద్దకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా త్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్‌ను మార్చాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో ప్రధాన రహదారిపై ధర్నాకు యత్నించిన అఖిలపక్ష నాయకులు, రైతులను పోలీసులు స్టేషన్‌కు తరలించే క్రమంలో పోలీసులకు, రైతులు, అఖిలపక్ష నాయకుల మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం పేదలను భూనిర్వాసితులను చేసే త్రిబుల్ ఆర్ కొత్త అలైన్‌మెంట్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, మాడ్గుల మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు, మాడ్గుల మాజీ సర్పంచ్ అంబల్ల జంగయ్యగౌడ్, నాగిల్ల మాజీ సర్పంచ్ బొజ్జ రమేష్‌రెడ్డి, అన్నెబోయిన్‌పల్లి మాజీ సర్పంచ్ ఆమనగంటి రాంరెడ్డి, చంద్రాయన్‌పల్లి మాజీ సర్పంచ్ కసిరెడ్డి యాదిరెడ్డి, మాజీ ఎంపిటిసిలు గౌని లాలయ్యగౌడ్, గడ్డం మమత సంజీవరెడ్డి, గ్యార వెంకటయ్య, ఆర్కపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ కల్లు రాజవర్ధన్‌రెడ్డి, మాడ్గుల సింగిల్‌విండో చైర్మన్ సూధిని తిరుమల్‌రెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు కృష్ణారెడ్డి, సురేందర్‌గౌడ్, సత్తూరు వెంకటయ్యగౌడ్, అఖిలపక్ష నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి మహోత్సవం





కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17): విశ్వకర్మ జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కందుకూరు మండల కేంద్రంలోని వినాయక దేవాలయంలోవిశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు కాసోజు ప్రశాంత్ చారీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జయంతి మహోత్సవం సందర్భంగా విశకర్మలకు శుభాకాంక్షులు తెలిపారు. ఆ భగవంతుని ఆశీస్సులు అందరికి ఉండాలని, అందరూ అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.నారోజు రామకృష్ణ చారీ,సిరిగిరి జంగాచారీ,కాసోజు శివకుమార్ చారీ, దేవోజు శివలింగ చారీ, సిరిగిరి అనంత చారీ, వింజమూరి పాండురంగా చారీ, కాసోజు వీరా చారీ, బత్తోజు శంకరయ్య చారీ,కూరెళ్ల నర్సింహ చారీ, రమేష్,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

★నేదునూరులో విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధ్యక్షులు ముకుందం చారీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామకృష్ణరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ పాండురంగారెడ్డి,నాయకులు ఇంద్రకంటి రాకేష్ గౌడ్, రాములు గౌడ్, వెంకటేష్, అఫ్జల్‌బేగ్, కృష్ణారెడ్డి, సురేష్, వెంకటేష్, రవీందర్, నర్సింహ రెడ్డి, రామకృష్ణ చారీ, శివప్రసాద్ చారీ, కూరెళ్ల నర్సింహ చారీ, సంఘం సభ్యులు ఈశ్వర్, మధు, రామకృష్ణ, సద్గుణా చారీ, నర్సింహ చారీ, ప్రేమ్ చారీ తదితరులు పాల్గొన్నారు.

★★ బేగంపేట్, రాచులూరు గ్రామాలలో విశ్వకర్మ జయంతి వేడకలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం దేవాలయం నుండి



కందుకూరు మండల కేంద్రం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ సభ్యులు రమేష్ చారీ, సురేష్ చారీ, రాజు చారీ, జ్ఞానేశ్వర్ చారీ, కర్నాకర్ చారీ, నర్సింహ చారీ, రాములు, శ్రీనివాస్ చారీ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందిన పల్లపు భీమ్

### అభినందించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ, శ్రీ విద్యా భారతి హై స్కూల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ పల్లపు భీమ్, విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ, ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందారు. ఈ మేరకు బుధవారం పల్లపు బీమ్, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆమె ఆశీర్వాదం తీసుకున్నారు. ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందినందుకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, పల్లపు భీమ్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. విద్యార్థులకు మంచి విద్యను అందించి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్, షేక్ అఫ్జల్,యంజాల అర్జున్, బాబు, మారుతి, శ్రీకాంత్, కార్తీక్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన బిజెపి నాయకులు



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17) నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని నార్సింగి చౌరస్తాలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినం సందర్భంగా జాతీయ జెండాను మున్సిపాలిటీ అధ్యక్షులు మెండే నాగేష్ ఆవిష్కరించారు. అనంతరం భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా పరిశుద్ధ కార్మికులకు స్వీట్లు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం రాష్ట్ర నాయకులు టి. ఆంజన్ కుమార్ ,దుద్దాల లక్ష్మినారాయణ , సిహెచ్ బిక్షపతి , బుచ్చిరెడ్డి , జి. శివరాజ్ , కె ప్రభాకర్ , డి. నాగేష్ , మద్దురి అనిల్ కుమార్ , బ్రాహ్మచారి , కాట్రగడ్డ విజయ్ కుమార్ , విజయ లక్ష్మి ,అరవింద్ , బి. గణేష్, పత్తి జైదీప్ , బి. కిరణ్ కుమార్ , ఎన్ .రాజేందర్ , చెన్నయ్య , మాస్కురి వెంకటేష్ , కృష్ణ , డి. శివరాజ్, నరేష్ , ఎమ్.రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించిన బి జె ఎం సి కమిషనర్ శరత్ చంద్ర




గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారంకేంద్రప్రభుత్వం ఆదేశముల మేరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కమిషనర్ అధికారుల తో పాటు కార్పొరేషన్ ప్రజా ప్రతినిధులు మహిళా సంఘాల సభ్యులతో స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి పి. శ్రీధర్, ఏఎంసి డి. చంద్రశేఖర్ రెడ్డి, డివై ఇ. ఇ జి. యాదయ్య , ఆర్ ఓ శివ కుమార్ , వివిధ సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# క్లస్టర్ వారీగా 139మంది జీపీవోలు విధుల్లోకి హాజరు...

● పూర్తి పార దర్శకంగా కౌన్సిలింగ్ ద్వారా కేటాయింపు

● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17):** గ్రామ పరిపాలన అధికారుల కేటాయింపు పూర్తి పారదర్శకంగా కౌన్సిలింగ్ ద్వారా జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.బుధవారం కలెక్టరేట్ సమావేశం హాలు నందు గ్రామ పాలన అధికారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.జిల్లాలో భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామ పరిపాలన అధికారుల నియామకానికి శ్రీకారం చుట్టిందని, వారికీ రాత పరీక్ష నిర్వహించి అర్హులైన వారికీ ఈ నెల 5 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందచేసిన విషయం విదితమే.ఈ నేపథ్యంలో జిల్లాకు సంబంధించిన 139 మందికి క్లస్టర్ వారీగా మండలాలకు కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు.కౌన్సిలింగ్ ద్వారా నియమించిన వారందరికి ఉత్తర్వులు జారీ చేస్తామని, నేటి నుండి విధుల్లోకి చేరాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డిఆర్ఓ మంగ్లీ లాల్, ఎఓ ఫర్హీన్ కాతున్, తదితరులు ఉన్నారు.





# మూడు చింతలపల్లిలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 17):** మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా కమిషనర్ పవన్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రజా పాలన ప్రాధాన్యతను గుర్తుచేశారు. కార్యక్రమంలో పురపాలక సంఘం అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని దినోత్సవాన్ని విజయవంతం చేశారు.



# ఆరోగ్యకరమైన సమాజం - పోషకాహారంతో సాధ్యం

: అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

● జిల్లాలో 8వ జాతీయ పోషణ మాసం ఉత్సవాలు ప్రారంభం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 17):**

"పిల్లలు, తల్లులు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం సంతోషంగా ఉంటుంది. ప్రతి లబ్ధిదారుడు అంగన్వాడీ సెంటర్ల ద్వారా అందించే పోషకాహారాన్ని తప్పక వినియోగించుకోవాలి. మానసికంగా, శారీరకంగా ఆరోగ్యవంతమైన తల్లులు%-%పిల్లలతోనే సమాజం ముందుకు సాగుతుంది" అని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తెలిపారు.

సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న 8వ జాతీయ పోషణ మాసం ఉత్సవాల భాగంగా, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో బుధవారం దుండిగల్ సెక్టార్ పరిధిలో ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

**గర్భిణీలు-బాలింతలపై దృష్టి:**

పోషణ మాసం సందర్భంలో గర్భిణీలు, బాలింతలు, 0-6 సంవత్సరాల లోపపోషణ గల పిల్లలందరికీ మెడికల్ విభాగం సమన్వయంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు.

దుండిగల్ సెక్టార్లో నిర్వహించిన సామూహిక శ్రీమంతాలు, అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పిల్లలతో కలిసి ఆమె స్వయంగా అన్నప్రాసన చేయించగా, అక్షరాభ్యాసం మరియు శ్రీమంతాల కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు.

**న్యూట్రి గార్డెన్లకు విత్తనాలు - యూనిఫాం పంపిణీ:**

తదనంతరం అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు న్యూట్రి గార్డెన్ ఏర్పాటుకు అవసరమైన విత్తనాలను అదనపు కలెక్టర్ అందజేశారు. అదే సమయంలో వారికి యూనిఫామ్ సారీస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తల్లులకు, అంగన్వాడీ టీచర్లకు, కమ్యూనిటీ పెద్దలకు పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.



**పోస్టర్ ఆవిష్కరణ:**

జిల్లాలో పోషణ మాసం ఉత్సవాల ప్రారంభాన్ని పురస్కరించుకుని అదనపు కలెక్టర్ రాధిక గుప్తా చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, మైనారిటీ సంక్షేమ అధికారి కాంతమ్మ, డిఆర్డీవో సాంబశివరావు, డిడబ్ల్యుఓ సిబ్బంది పాల్గొన్నారు.

**జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు:**

జిల్లాలోని 793 అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతిరోజూ నిర్వహించాల్సిన కార్యక్రమాల షెడ్యూల్ ఇప్పటికే విడుదలైంది. దాని ప్రకారం గ్రామీణ స్థాయిలో గ్రామ ఆరోగ్య, పారిశుధ్య, పోషణ దినోత్సవం మరియు సమాజం ఆధారిత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ క్రమంలో మహిళా సంఘాల సమావేశాలు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు జరుగుతాయి. రక్తహీనత గల మహిళలు, పిల్లలను గుర్తించి వారికి తగిన మార్గనిర్దేశం అందిస్తారు.




తూముకుంట మున్సిపల్ కార్యాలయంలో

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

● జాతీయ జెండాను ఆవిష్కరించిన కమిషనర్ జ్యోతి



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్,17):** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బుధవారం తూముకుంట పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్ ఎం.ఎన్. ఆర్. జ్యోతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నేటి నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జరిగే స్వచ్ఛత హీ సేవా 2025 కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్ ను జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రావణ్ కుమార్, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఆపరేటర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటో దొంగను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

● మూడు ప్యాసింజర్ ఆటోలు స్వాధీనం

● నిందితుడు రిమాండ్‌కు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 17):** మేడ్చల్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఆటో చోరీలకు పాల్పడు తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. ఈ వివరాలను బుధవారం మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీపీ శంకర్ రెడ్డి, సీఐ అద్దాని సత్యనారాయణ వెల్లడించారు. దుండిగల్ మండలం గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన కోరుప త్తి శ్రీరాములు (30) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే చెడు అలవాట్లకు బానిసై, డబ్బుల కొరతతో సులభంగా సంపాదించుకోవాలనే ఉద్దేశంతో హ్యాండిల్ లాక్ లేని ఆటోలను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నాడని అధికారులు తెలిపారు. నిందితుడి వద్ద నుండి మూడు ప్యాసింజర్ ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అతన్ని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఐ కిరణ్, ఎస్సై అశోక్, హెడ్ కానిస్టేబుల్ కళ్యాణ్ గౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పూడూరులో ఘనంగా తెలంగాణ విలీన దినోత్సవ వేడుకలు



● జాతీయ జెండా ఆవిష్కరించిన యువజన కమిటీ అధ్యక్షుడు మార్కంటి నాగరాజు

**మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 17):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధి పూడూరు గ్రామంలోని ముదిరాజ్ సంఘం వద్ద తెలంగాణ విలీన దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కమిటీ అధ్యక్షుడు మార్కంటి నాగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ - "నైజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడుతూ అప్పటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆదేశాలతో కేంద్ర బలగాలు 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణను భారత యూనియన్‌లో విలీనం చేశాయి. దేశానికి స్వతంత్రం వచ్చిన సంవత్సరం తర్వాత తెలంగాణకు నిజాం నుండి విముక్తి లభించింది. నిజాం ప్రభువులు, దొరలు, పెత్తందారులు, భూస్వాములపై సాయుధ రైతాంగ పోరాటయోధులు వీరోచితంగా పోరాడారు" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో యువజన కమిటీ ఉపాధ్యక్షుడు జి. పరమేష్, నీరుడి శ్రీరామ్, ప్రసాద్, కొండ శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు తుపాకుల కృష్ణ, కోలా వెంకటేష్, మల్లెల కృష్ణ, శేఖర్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, తులసి శ్రీనివాస్, గ్రామస్తులు నక్క మల్లికార్జున్, అనంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన బీజేపీ నేతలు



బాలాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17):బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవం ను బీజేపీ శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ నిమ్మల రవికాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినంను పురస్కరించుకుని స్థానిక ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవికాంత్ గౌడ్ మాట్లాడుతూ...తెలంగాణ విమోచన దినోత్సవం రాష్ట్ర స్వేచ్ఛా గాథలో ఒక ముఖ్యమైన ఘట్టం. ఈ దినాన్ని ప్రతి యువత స్ఫూర్తిగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలిని ఆయన అన్నారు.అలాగే, ప్రధాని నరేంద్ర మోదీ సేవలు దేశ అభివృద్ధికి మార్గదర్శకాలు అవుతున్నాయి. ఆయన జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం గర్వకారణం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రామిరెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, బీజేపీ కౌన్సిల్ సభ్యులు తర్రే మల్లేష్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, తోట శ్రీధర్ రెడ్డి, గూడపు ఇంద్రసేన, సింగిల్ విండో మాజీ చైర్మన్ పెత్తుల పుల్లారెడ్డి, బ్యాంకు డైరెక్టర్ తోట ప్రతాప్ రెడ్డి, గిరిరాజ్ ముదిరాజ్, బీజేపీ సీనియర్ నాయకులు ఏనుగు మోహన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు పాలుబాయ్ లక్ష్మణ్, మర్రి అంజి రెడ్డి, పెత్తుల యాది రెడ్డి, పోరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మన్నెం బుచ్చి రెడ్డి, మంత్రి అశోక్ ముదిరాజ్, తిరుపతి, సంతోష్ ముదిరాజ్, బూత్ అధ్యక్షులు జెనిగే నర్సింగ్ యాదవ్, తోట శ్రీకాంత్ రెడ్డి, గడ్డం ఇంద్రసేన రెడ్డి, మంత్రి శ్రీధర్ ముదిరాజ్, గడ్డం శ్రీకాంత్ రెడ్డి, జేనిగే శ్రీశైలం యాదవ్, గూడూరు చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, అంకంగారి రవి గౌడ్, తోట మహేందర్ రెడ్డి, తోట అరవింద్ రెడ్డి, బీజేపీ ప్రధాన కార్యదర్శి ఎల్చల భాస్కర్ రెడ్డి, అందెల ఐలయ్య యాదవ్, మంత్రి కృష్ణ, యాతం శ్రీధర్ యాదవ్, అంకగారి రాము గౌడ్, నర్సగళ్ల శ్రీకాంత్, బండారి వంశీ, సాయి కిరణ్, తోట సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం, ప్రాంత ప్రజలతో నేతలు స్వేచ్ఛా ఉద్యమంలో తెలంగాణ వీరుల త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ విమోచన దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు.

# తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేయాలిని ప్రతిజ్ఞ..చేసిన బిజెపి నాయకులు

**- "గుర్రంగూడ లో జాతీయ జెండా ఎగరవేయుట" - "వీరుల త్యాగాలను స్మరించుకున్న బిజెపి నాయకులు"**

బాలాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17): స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ, తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేసిన గుర్రం గూడలోని భారతీయ జనతా పార్టీ నాయకులు.
బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని
1948లో నిజాం పాలన నుండి విముక్తి పొందిన తెలంగాణ విమోచన దినోత్సవం ను గుర్రంగూడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంలో బీజేపీ మాజీ కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగే శంకర్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు.
ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ..1948లో భారతరత్న సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వంలో హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనం కావడం తెలంగాణ చరిత్రలో గర్వించదగిన ఘట్టం. ఈ చరిత్రను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి అని అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని నిరంతరం పోరాడుతున్న ఏకైక పార్టీ బీజేపీ, అని పేర్కొన్నారు.బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, పార్టీ ఆదేశాల ప్రకారం గుర్రంగూడలో జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో



మాజీ కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్, సీనియర్ నాయకులు జక్కిడి సురేందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, ప్రవీణ్ చారీ తదితరులు పాల్గొన్నారు.
శక్తి కేంద్ర ఇన్చార్జ్ 1 కొండ హిమంత్ రెడ్డి,
శక్తి కేంద్ర ఇన్చార్జ్ 2 జక్కిడి మారుతి రెడ్డి,
బీజేవైఎం కార్యవర్గ సభ్యులు %-% రంగారెడ్డి జిల్లా కార్యక్రమం చివరగా స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ, తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# ప్రజా పాలనలో రైతు సమస్యలు రెవెన్యూ సమస్యలు చాలావరకు తీరాయి

**- రెవెన్యూ శాఖలో మళ్లీ గ్రామ రెవెన్యూ కార్యదర్శిలను నియమించడం మంచి పరిణామం - ఈ ప్రభుత్వంలో రెవెన్యూ శాఖలో సమూలమైన మార్పు జరిగింది... తాసిల్దార్ గౌతమ్ కుమార్**



మొయినాబాద్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17 )... ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెవెన్యూ శాఖలో ఉన్న అనేకమైన సమస్యలు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు చాలావరకు తీర్చగలిగామని మొయినాబాద్ తాసిల్దార్ గౌతం కుమార్ అన్నారుసెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని మండల మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపాలిటీ కార్యాలయాలు గ్రామపంచాయతీ కార్యాలయాలు మండల ప్రభుత్వ కార్యాలయాలపై జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా తాసిల్దార్ గౌతమ్ కుమార్ మాట్లాడుతూ ఈ ఈ ప్రభుత్వ పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి అందిస్తున్నారు ముఖ్యంగా రెవెన్యూ శాఖలో కూడా రైతులకు కావలసిన విధంగా భూభారతి పేరుతో రెవెన్యూ రికార్డుల్లో సమూలమైన మార్పులు చేయడం జరిగిందన్నారు గతంలో గ్రామాల్లో ఉన్న రెవెన్యూ కార్యదర్శిలను తిరిగి రెవెన్యూ శాఖలో నియమించడం మంచి శుభ పరిణామం అన్నారు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా ఇతరత్రా రెవెన్యూ సమస్యలను తెలుసుకునేందుకు గ్రామ రెవెన్యూ వ్యవస్థ ఉండడం అవసరమన్నారు రెవెన్యూ శాఖలో మరిన్ని సమస్యలను తీర్చడం సాధ్యమవు తుందన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వినోద్ ఆర్ ఐ రాజేష్ రెవెన్యూ సిబ్బంది అక్షయ్ మహేందర్ హరీష్ మహేష్ చిరంజీవి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సాయుధ పోరాటంలో మతోన్మాద పార్టీ పాత్రే లేదు

**భూస్వాములను ఎదిరించి భూములు పంచి ఇచ్చింది కమ్యూనిస్టులు**

యాచారం, మేజ న్యూస్ (సెప్టెంబర్ 17): వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని చింతపట్ల గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతాంగ సాయుధ పోరాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిపిఎం మండల పార్టీ కార్యవర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య పాల్గొని మాట్లాడుతూ... ఆనాటి హైదరాబాద్ సంస్థాన్ అధినేత నిజాం సర్కార్ పాలనలో ప్రజలు అణచివేతకు గురయ్యారని, నిజాం నిరంకుశ పాలనతో భూస్వాములు, పెత్తందారులు, జాగిర్దారులు, రజాకార్ల కబంధ హస్తాల్లో నలిగిపోతుంటే, ప్రజలను చైతన్య పరిచి, ఎర్రజెండాలతో ఎదురు తిరిగి, తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిజాం కు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాడి ప్రాణ త్యాగాలు చేసి, పేద ప్రజలకు భూములు అందించి దున్నే వాడిదే భూమి చేసి రైతులకు అండగా నిలిచారు. నేడు తెలంగాణ సాయుధ పోరాటాన్ని మతోన్మాద బిజెపి వక్రీకరిస్తుందని,



హిందూ, ముస్లింల వివాదంగా చిత్రీకరిస్తుందని విమర్శించారు. నాటి రైతాంగ సాయుధ పోరాటంలో మేమున్నామని చెప్పుకుంటున్న మతోన్మాద పార్టీ పాత్రే పోరాటంలో లేకపోగా, భూస్వాములతో కలిసి ప్రజలను హింసించారని చరిత్ర చూసుకోవాలని, చరిత్ర ఎవ్వరు మార్చలేరని, మార్చే ప్రయత్నం చేస్తే ప్రజా తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ లాంటి వీర వనితలు ఆదర్శమని గుర్తు చేశారు.

**ప్రధాని నరేంద్రమోదీ పుట్టినరోజు సందర్భంగా తుర్కయంజాల్ లో రక్తదాన శిబిరం**



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( సెప్టెంబర్ 17) : ప్రధాని నరేంద్రమోదీ పుట్టినరోజు సందర్భంగా బుధవారం తుర్కయంజాల్ లో భారతీయ జనతాపార్టీ కార్యకర్తలు రక్తదాన శిబిరం కార్యక్రమం నిర్వహించారు.మున్సిపాలిటీ బీజేపీ పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఏబీఆర్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన బ్లడ్‌క్యాంప్‌లో యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర నర్సయ్యగౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాంభూపాల్ గౌడ్ మాట్లాడుతూ మోదీ ప్రధాని పగ్గాలు చేపట్టాక దేశంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు.ఇటీవల చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో మోదీ ప్రతిష్ట ఎంతగానో పెరిగిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్, సీనియర్ నాయకులు నోముల దయానంద్ గౌడ్, కొత్త రాంరెడ్డి, బచ్చిగళ్ల రమేష్, తూళ్ల నర్సింహ గౌడ్, అర్జున్ గౌడ్, బలదేవరెడ్డి, శ్రవణ్ గౌడ్, కొంతం బాల్ రెడ్డి, యూసుఫ్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, నందగిరి సురేష్, కొలను రవీందర్ రెడ్డి,గుండా కృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గుఱ్ఱం పల్లి పాఠశాలలో తెలంగాణ విమోచన దినోత్సవం



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:17): మండల పరిధిలోని గుఱ్ఱం పల్లి పాఠశాలలో ఈ రోజు ఉదయం తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా జరిగింది. ప్రధానోపాధ్యాయులు విట్టాల య్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరంమాట్లాడుతూ ఈ రోజు ఈ జెండ ను ఎందుకు ఎగురవేస్తరు అంటే మన రాష్ట్రం నిజాం పాలన లో మన ప్రజలను నానా ఇబ్బందులకు గురిచేశారు అని ఆయన అన్నారు. మనవారు ఏదేని పండుగలు జరుపు కోకుండ నానా ఇంసలు పెట్టేవరని ఆయన గుర్తచేశారు. ప్రజల కష్టాలను చూసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో భారత సైన్యం హైదరాబద్ చుట్టూ ముట్టి నిజాం పాలన నుంచి విముక్తి కల్పించటం జరిగిందని ఆయన తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన ఐక్యతా స్ఫూర్తిని అందర ము అలవర్చుకోవాలి అని, ముఖ్యంగా మన విద్యార్థు లు చిన్న స్థాయి నుంచే సమైక్యత ను అలవాటు చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు విఠల యా పిలుపునిచ్చారు.%ఆ%. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంగీత, సుగుణ, జువెరియా, నిర్మల, విద్యార్థులు, గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం



యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17): తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని యాచారం మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్ జాతీయ జెండా ను ఎగురవేసి మాట్లాడుతూ... నిజాం కబంధ హస్తాల నుంచి హైదరాబాద్ సంస్థానం విముక్తి పొందిన రోజును తెలంగాణ విమోచన దినంగా పాటిస్తున్నామని తెలిపారు.ఆనాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం నిరంకుశ పాలనను వ్యతికించి, భారత సైన్యాన్ని రంగంలోకి దింపి, ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించి, పోలీస్ యాక్షన్ తో హైదరాబాద్ ప్రజలను నిజాం పాలన నుంచి హైదరాబాద్ ప్రజలను నిజమైన స్వాతంత్రులను చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మేకల యాదగిరి రెడ్డి, నాగని యాదయ్య, ముదిరెడ్డి శ్రీధర్ రెడ్డి, తాంద్ర రవీందర్, కొండా మధుకర్ రెడ్డి, ఆంబోజి జగదీష్ యాదవ్, గొల్లపల్లి జంగయ్య గౌడ్, కుమ్మరిగూడెం పురుషోత్తం, రాయికంటి విజయ్ కుమార్, పల్లపు నరేష్, మాధం జంగయ్య, నాయిని పాండురంగారెడ్డి, ముదిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, దేవరకొండ ఈశ్వర్, బొక్క బాలవర్ధన్ రెడ్డి, గౌర లక్ష్మణ్, నడికుడి కృష్ణ, పత్తి రాజు, బొడ్డు బాషా, సాటు మల్లేష్, కుంటి రాజు, నీలం రమేష్, కొండాపురం నాగరాజు, సంగెం శ్రీనాథ్, కుంచారం సందీప్ రెడ్డి, గంగల శ్రీశైలం, మారగోని శేఖర్, పుప్పాల శాంతి కుమార్, బూత రాజు నాగరాజు, యెడెల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల బలోపేతానికి దాతల సహకారం అభినందనీయం



**దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17):** దాతల సహకారంతో దోమ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేస్తామని దోమ మండల విద్యాధికారి వెంకట్ అన్నారు. బుధవారం నాడు దోమ మండలపరిధిలో ని ఊట్ పల్లి గ్రామంలో నిర్వహించిన టై బెల్ట్ ఐడి కార్డ్ పంపిణీ కార్యక్రమంలో గతంలో పనిచేసిన ఉపాధ్యాయులకు నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దోమ మండల ఎంఈవో వెంకట్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రాథమికోన్నత పాఠశాల ఊట్ పల్లి గ్రామంలో గతంలో 7 సంవత్సరాలుగా నిబద్ధతతో పనిచేసి విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ది పాఠశాలలో పనిచేసి పెద్దేముల్ మండలంలోని గోపాల్ పేట్ స్కూలుకు పదోన్నతి పై వెళ్ళిన చంద్రశేఖర్ రెడ్డి సార్ గారికి, దోమ మండల ఎంఈవో వెంకట్ పాఠశాల యాజమాన్యం గ్రామ పెద్దలు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన సేవలను అభినందించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు తనవంతు చిరు కానుకగా చంద్రశేఖర్ రెడ్డి 10వేల ర ూ పా య ల తో విద్యార్థులకు జియోమెట్రీ బాక్స్ లు పంపిణీ చేశారు.

అనంతరం ఊట్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు దోమ మండల జనరల్ సెక్రెటరీ పట్లోళ్ల రాజేష్ రెడ్డి పాఠశాల విద్యార్థులకు టై బెల్ట్ ఐడి కార్డ్ ఇప్పించారు.

ఈసందర్భంగా వారిని మండల విద్యాశాఖాధికారి ఎంఈవో వెంకట్ రాజేశ్ రెడ్డిని ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. అనంతరం పాఠశాలలో గతంలో పనిచేసి బదిలీ పై వెళ్ళిన ఉపాధ్యాయులను కూడా గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య, గ్రామ మాజీ సర్పంచ్ మామిళ్ల నర్సింలు, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, పాఠశాల కమిటీ చైర్మన్ రాధ, గ్రామ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి, మాజీ చైర్మన్ బండి శ్రీనివాస్, రిపోర్టర్ గుగ్గిల రాము, గ్రామంలోని ఉపాధ్యాయులు అనంతయ్య, సత్యనారాయణ పాఠశాల ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, ఇలియస్, మనోరమ, లక్ష్మీబాయి, చంద్రకళ, నాగజ్యోతి, మనోహర తదితరులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన ఆవిర్భావ దశాబ్ది జెండా ఆవిష్కరణ

- సామాజిక న్యాయం- రాజ్యాధికారం సాధనే లక్ష్యంగా దశాబ్ద కాలంగా లంబాడి, బంజారాల మనుగడ సాధనకై పోరాడుతున్న సంఘం సేవాలాల్ సేన



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17):**
సేవాలాల్ సేన ఆవిర్భావ దశాబ్ది జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో జెండా ఆవిష్కరణ సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు అంగోత్ రాంబాబు నాయక్‌కి చేతుల మీదగా జిల్లా నాయకులు రాత్ల చందర్ ఇంచార్జ్ బాలకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి రోజు దశాబ్ద ఉత్సవ ఆవిర్భావ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేసి జాతి ఐక్యతను చాటి చెప్పడమే సేవాలాల్ సేన ప్రధాన కర్తవ్యం...స్వతంత్రం వచ్చి నీటికి 79 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ అలాగే ఈ రాష్ట్రంలో ఎన్ని అగ్రకులాల ప్రభుత్వాలు మారినప్పటికీ అమాయక లంబాడి,బంజారా గిరిజనుల భవిష్యత్తు స్థితిగతులు మారే పరిస్థితి కనబడటం లేదు. కావున ఈ దశాబ్ద కాలంగా చేసినటువంటి పోరాటాల ఫలితం రేపటి రూపానికి మరో మార్గదర్శకంగా ఉండాలనే ఆలోచనతోటి ఈ రాష్ట్రంలో ఉన్నబడినటువంటి లంబాడి గిరిజన బిడ్డలను దృష్టిలో పెట్టుకొని సమర శంఖాన్ని పూరించాలనే సంకల్పంతో ముందుకు కదులుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు అంగీతూ రాంబాబు నాయక్, రేఖ్యా నాయక్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ, పత్లవత్ రవి నాయక్, రాష్ట్ర ఉప అధ్యక్షులు, ఎల్ఎచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి పాత్లవత్ గోవింద్ గోర్ బంజారా హక్కుల సాధన సమితి అధ్యక్షుడు వినోద్ జాదవ్, ఉప అద్యక్షులు అంగోత్ వీరేందర్ నాయక్, నాయక్, చందర్ నాయక్ వికారాబాద్ మాజీ కౌన్సిలర్, వికారాబాద్ జిల్లా సేవా లాల్ సేన మాజీ అధ్యక్షుడు పరశురామ్,విజయ్ నాయక్ మాజీ ఎంపీపీ,గోపాల్ నాయక్, మైపాల్ నాయక్ నాయక్,కొర్ర బాలకృష్ణ నాయక్ వికారాబాద్ జిల్లా ఇన్చార్జి,జిల్లా నాయకులు,వివిధ మండలాల నాయకులు సేవా లాల్ సేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాజ సేవకుప్రతి ఒక్కరు ముందుకు రావాలి...

- గాజీపూర్ వద్ద దాతల సహాయంతో రోడ్డుపైగుంతలను మూయించిన
- తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్, ఎస్ఐ వేణుకుమార్



పెద్దేముల్ మండల గాజీపూర్ వంతెన వద్ద పడిన గుంతలను ముయిస్తున్న ఎమ్మార్వో వెంకటేష్ ప్రసాద్, ఎస్ఐ వేణుకుమార్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17):**
సమాజ సేవకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్, పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్ కోరారు. గత వారం రోజుల నుండి కరుస్తున్న భారీ వర్షాలకు తాండూరు–సంగారెడ్డి ప్రధాన రహదారిపై పెద్దేముల్ మండల గాజీపూర్ వంతెన వద్ద ఇరు వైపుల గుంతలు పడి ప్రయాణికులు ఇబ్బందులు పడటంతో బుదవారం దాతల సహయంతో పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్, పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్‌లు దాతలు పెద్దేముల్ ఆజంఖాన్, గాజీపూర్ ప్రకాష్‌రెడ్డి, గాజీపూర్ గౌస్‌లతో పాటు ఇతరుల సహకారం, అధికారుల సమన్వయంతో జీసీబీల సహకారంతో వంతెన వద్ద రోడ్డుపై ఉన్న బురదను చదును చేయించి ,గుంతలల్లో కంకర వేయించారు.ఇందుకు ప్రతి ఒక్కరు సమాజ సేవకు ముందుకు వచ్చి అభివృద్ధికి సహకరించాలన్నారు. ఎవరో వస్తారు... ఏదో చేస్తారు అని అలోచించ కుండా ప్రయాణికులకు, ప్రజలకు కలుగుతున్న కష్టాలు, ఇబ్బందులకు మనమే భాగసాములై చెయ్యి చెయ్యి కలపి ముందుకు సాగి ప్రజల కష్టాలను తీరుద్దామనే ఆలోచన విధానాన్ని కలిగి ఉండాలని అన్నారు. ఇంతకు ముందు కందనెల్లితండా వద్ద సంగారెడ్డి ప్రధాన రహదారిపై పడిన గుంతను కూడ దాతల సహకారంతో ముయిం చడం జరిగింద న్నారు. పెద్దేముల్ మండలంలో ప్రధాన రహదారులపై గుంతలు పడి ప్రయానికులు ఇబ్బందులు పడుతుంటే దాతల సహకారం, గ్రామ ప్రజలు, యువకుల సహకారంతో సమస్యలు పరిష్కరించేల కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నర్సింగ్‌రావు, దాతలుపెద్దేముల్ ఆజంఖాన్, గాజీపూర్ ప్రకాష్‌రెడ్డి, గాజీపూర్ గౌస్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.



రోడ్డు పై ఉన్న బురదను జేసీబీల ద్వార తొలగిస్తున్న దృశ్యం

## నాగారంలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభం



**కీసర,మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 17):**
దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ 75వ పుట్టినరోజు పురస్కరించుకుని సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా నాగారంలో ఉచిత వైద్యశిబిరం జరిగింది. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. రామకృష్ణ నగర్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటుచేసిన క్యాంపులో జనరల్ ఫిజీషియన్, కంటి, దంత, క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా జరుపగా కానీవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి..



**వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17):**
ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి అన్నారు. బుధవారం కుకచర్ల మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ ఆలయ నిర్మాణానికి కమిటీ ఏర్పాటు చేసి దేవాదాయ శాఖకు ఆలయ కమిటీకి సంబంధించిన ప్రతిపాదనలు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, బిసి సెల్ మండల అధ్యక్షుడు మహేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామచంద్రయ్య, భరత్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్...

## స్వర్ణ నారి స్వశక్తి పరివార్ - అభియాన్

**ముఖ్య అతిధిగా హాజరైన దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి**



**కీసర,మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 17):** తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు కీసర ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో మహిళల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తునట్లు కీసర ప్రాథమిక అరోగ్య కేంద్రం వైద్యురాలు డా.మనూజ రెడ్డి తెలియజేశారు. బుధవారం స్వస్థ నారి స్వశక్తి పరివార్–అభియాన్ మొదటిరోజు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేప్పడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. నేటి నుండి 15 రోజుల పాటు మండలంలో స్పెషల్ డ్రైవ్ ఉంటుందని ప్రజలందరు ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు కీసర మాజీ ఎంపీటీసీ బెలిదే రమేష్ గుప్తా, కీసర కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు జూపల్లి రవీందర్, చర్లపల్లి కృష్ణా రెడ్డి, ఆసుపత్రి హెల్త్ సుపర్వైజర్ కె.ప్రకాష్, ఏ ఎన్ ఎంలు, ఆశలు, ఆసుపత్రి సిబ్బంది శ్రీనివాస్, నరేందర్, ఫార్మసీస్ట్ పాల్గోన్నారు.



## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17):జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ప్రత్యేక అధికారి జి వెంకటనారాయణ జెండా ఆవిష్కరించి, మున్సిపల్ అధికారులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్, అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, మాజీ కౌన్సిలర్ కె లక్ష్మీనారాయణ, నవీన్ గౌడ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గ్రామకమిటీ ఉపాధ్యక్షుడికి పితృవియోగం

★మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17): కడ్తాల్ మండలం రావిచేడ్ బిఆర్ఎస్ గ్రామకమిటీ ఉపాధ్యక్షులు బందరి యాదయ్య తండ్రి చిన్న నర్సింహ్మ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తెల్లవారుజామున మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులతో కలిసి చిన్న నర్సింహ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బిఆర్ఎస్ గ్రామకమిటీ ఉపాధ్యక్షులు యాదయ్య, ఆయన కుటుంబీకులను ఓదార్చి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. నివాళులర్పించినవారిలో సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్, మాజీ ఎంపీటీసీలు బొప్పిడి గోపాల్, వసంత, బిఆర్ఎస్ రావిచేడ్ గ్రామకమిటీ అధ్యక్షుడు రమేష్, నాయకులు, గ్రామస్థులు బాలక్రిష్ణ, లింగం, జితేందర్ రెడ్డి, పవన్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 17): మండలంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకుని బుధవారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలలో జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. పోలీస్‌స్టేషన్‌లో సీఐ కె.సీతారం,ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయాలలో తహసీల్దార్ కె.గోపాల్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సరిత, ఎంఈవో కార్యాలయంలో మండల విద్యాధికారి నర్సింహా, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ సత్తినేని వెంకట్రామ్‌రెడ్డి జాతీయ పతాకం ఆవిష్కరించారు. గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ పతాకం ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో డీటీ రాజు, డిప్యూటీ తహసీల్దార్ శేఖర్, ఎంపీవో గీత, సూపరింటెండెంట్ సులోచన, ఆర్ఐ శ్రీకాంత్, ఈవో నిమ్మ యాదగిరిరెడ్డి, ఎంపీఎం నరేందర్‌రెడ్డి, నాయకులు డీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్, సింగిల్ విండో డైరెక్టర్లు పాండురంగారెడ్డి,నర్సింహా, అంజమ్మ, యశోద, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎండి అప్జల్ బేగ్, సురేష్, పాల్గొన్నారు.

## జిల్లేడులో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు: 17): మండల పరిధిలోని జిల్లేడు గ్రామములో బుధ వారం నాడు ఘనంగా జాతీయ జెండా ను ప్రధానోపాధ్యాయు రాలు రజిత ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మసుల సత్తయ్య , మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ వైస్ చైర్మన్ ఇటిల ము ఏళ్ళేశ్వర్, పొట్టి బాల్ చంద్రయ్య, యంగాన్న గారి బాలయ్య, కావాలి వెంకటేష్, రమేష్, మద్దూరి మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం



మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17): తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని మున్సిపల్ కార్యాలయంలోని బుధవారం మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో జెండా ఎగువేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందితో స్వచ్ఛభారత్, స్వచ్ఛ మున్సిపల్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ నరేందర్, మాజీ కౌన్సిలర్ ఫ్లోర్‌లీడర్ రామక్రిష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 17): కొందుర్గు మండల కేంద్రంలో బుధవారం ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం వద్ద ఎంపిడివో అనురాధ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపివో విజయకుమార్ పాల్, సూపరిడెంట్ గణపతి, పిఏసిఎస్ చైర్మన్ సి దామోదర్‌రెడ్డి, నాయకులు కె రాములు గౌడ్, చేవెళ్ల కృష్ణయ్య, మల్లేష్ గౌడ్, ఎపివో నర్సింగ్ రావు, పంచాయితి కార్యదర్శి సురేఖ పాల్గొన్నారు.

## గ్రామస్తుల తాగునీటికి సొంత నిధులతో బోర్ వేయించిన దాతలు





నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17): నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో ప్రజల తాగునీటి సమస్య పరిష్కారానికి బుధవారం గ్రామ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ, ఆధ్వర్యంలో దాతలు ముందుకువచ్చి సొంత నిధులతో డ్రిల్లింగ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గతకొంత కాలంగా ప్రజలు నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించిన దాతలు కాట్న బాల్‌రాజ్, జంగిలి శేఖర్, వడ్ల అంజయ్య, కంద్యాంల నందమయ్య, గుండాల శ్రీశైలం, ఆలూరి మల్లయ్యలు బోర్ డ్రిల్లింగ్, మోటార్ ఏర్పాటుకు అవసరమైన నిధులను స్వతహాగా ప్రోగుచేసి బుధవారం బోర్ డ్రిల్లింగ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కావలి కృష్ణ, దాతలు మాట్లాడుతూ ప్రజల తాగునీటి ఇబ్బందులను దూరం చేసి సమస్య శాశ్వత పరిష్కారానికి బోర్ డ్రిల్లింగ్ పనులు చేపట్టినట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో గ్రామాభివృద్ధికి తమవంతు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, గ్రామస్థులు, దాతలు పాల్గొన్నారు.

## పరిశ్రమ కాలుష్యం వల్ల పంట నష్టం

– రెవెన్యూ అధికారులకు వినతి పత్రం ఇచ్చిన రైతు

కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 17): మండల శివారులో ఉన్న గోదావరి బ్యాటరీ పరిశ్రమ కాలుష్యం వల్ల తమ పంట పోలాలు నాశనం అవుతున్నాయని మండల కేంద్రానికి చెందిన రైతులు రాయికంటి వెంకటయ్య, రాయికంటి గోపాల్‌లు బుధవారం రెవెన్యూ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. పచ్చని పంటలతో ఉన్న తమ పోలాల పక్కనే పరిశ్రమను ఏర్పాటు చేయడం వల్ల పరిశ్రమ నుంచి వెలువడే కాలుష్యం ప్రతి రోజు తమ పంట పోలాలపైకి వస్తుండడంతో పంటలు నల్లగా మారి, దిగుబడి తగ్గుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు వినతి పత్రంలో అధికారులను కోరారు.

## అవినీతి నిజమని తేలితే కఠిన చర్యలు తీసుకోవాలి

బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాజునాయక్



మహేశ్వరం,మేజర్ న్యూస్ (సెప్టెంబరు 17): మోడల్ స్కూల్‌లో అవినీతి నిజమని తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాజునాయక్ అధికారులను కోరారు. బుధవారం మండలం కేంద్రంలోని మోడల్ స్కూల్‌ను మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి ఆదేశాను సారం సందర్శించారు. ఈ సందర్భగా రాజు నాయక్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గోపిని గత నాలుగైదు రోజులుగా వార్త పేపర్లలో వస్తున్న విషయం పై వివరణ కోరగా, ఇప్పటివరకు 1 లక్ష 80 వేల రూపాయలు వచ్చాయని వాటికి సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు స్కూల్ స్టాఫ్ తో కలిసి తీర్మానాలు రాసుకొని వాటిని ఖర్చు చేసినామని ఎలాంటి నిధులు దుర్వినియోగం కదలని చెప్పారు.. మాకు గోపి ఇచ్చిన వివరాలు సంతృప్తిగా లేవని ఇలాంటి అవకతవకలు ముందు జరగ కూడదని హెచ్చరించిన నాయకులు దీనిపై సమగ్రమైన సమాచారాన్ని రాబట్టి ఇలాంటి చర్యలు నిజమని తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏ మోతిలాల్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు దయ్యాల శ్రీనువాస్, పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, దేవుల నాయక్, కృష్ణా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహేశ్వరం మోడీ పుట్టిన రోజు వేడుకలు





మహేశ్వరం,మేజర్ న్యూస్(సెప్టెంబరు 17) : భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినన్ని పురస్కరించుకొని మహేశ్వరం మండలం కేంద్రంలో రక్త దాన శిబిరన్ని బీజేపీ మండల అధ్యక్షులు యధిక్ , యువమోర్చ మండల అధ్యక్షులు శ్రవణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది.విశ్వ వేదికపై భారత గౌరవాన్ని నూతన శిఖరాలకు చేర్చిన నేత ప్రతి భారతీయుని గుండెల్లో ఆశ, విశ్వాసం నింపిన నాయకుడు, మన ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా అతి ఘనంగా రక్త దాన శిబిరన్ని ఘనంగా నిర్వహించారు. 75 వ జయంతి ని పురస్కరించుకొని 75 మంది యువకులు రక్తదానం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ , రంగారెడ్డి జిల్లా ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం అసెంబ్లీ ఇంచార్జి అందెల శ్రీరాములు ,సేవా పక్వాడా జిల్లా కన్వీనర్ కాసుల అనంతయ్య గౌడ్ , కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పాపయ్య గౌడ్ , మహేశ్వరం మండల సేవా పక్వాడా కన్వీనర్ మాధవ చారి, సహ కన్వీనర్ అయిళ్ల యాదయ్య గౌడ్ , కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు కాసాని వెంకటేష్ , దళిత మోర్చా రాష్ట్ర నాయకులు ముత్యం ,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ యాదవ్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు దేశ్యా నాయక్ , బీజేపీ సీనియర్ నాయకులు అశోక్ ,శ్రీధర్ రెడ్డి , హన్మంతు నాయక్ , నాగరాజు ,మాజీ సర్పంచ్ లు రఘుపతి , శంకర్ , శ్రీనివాస్, ఎంపీటీసీ కృష్ణ నాయక్, యువమోర్చ నాయకులు రఘు గౌడ్ , ప్రకాష్, మాధవ్, ఉపేందర్ , చింటూ బూత్ అధ్యక్షులు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేశంపేటలో మోదీ జన్మదిన వేడుకలు

– రక్తదానం చేసిన బీజేపీ నాయకులు, యువకులు

కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17): దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను కేశంపేట కేంద్రంలో బుధవారం బీజేపీ మండల పార్టీ అధ్యక్షులురాలు రొల్లు రాధికగౌడ్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బీజేపీ నాయకులు నిర్వహించిన రక్తదాన శిబిరంలో యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తాన్ని దానం చేసి మోదీపై అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్రత సీనియర్ నాయకులు అందెబాబయ్య, విష్ణువర్ధన్‌రెడ్డిలు వచ్చి రక్తదానం చేసిన యువకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రఘురాంగౌడ్, నర్సింహ్మయాదవ్‌లతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి నారీ ఆరోగ్యం - ప్రతి కుటుంబం శక్తివంతమైన బాటలో: డాక్టర్. సీ. ఉమా గౌరి

### ... స్వస్థ నారీ - సశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 17):** "ప్రతి నారీ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం శక్తివంతం అవుతుంది" అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యాధికారిణి డాక్టర్. సీ. ఉమా గౌరి అన్నారు. మహిళల ఆరోగ్యం బలోపేతం చేయడం ద్వారా సమాజం అభివృద్ధి సాధిస్తుందని ఆమె పేర్కొన్నారు.

బుధవారం భారత ప్రధానమంత్రి చేతుల మీదుగా దేశవ్యాప్తంగా కార్యక్రమం ప్రారంభమైన అనంతరం, ఆల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా స్థాయి "స్వస్థ నారీ - సశక్త్ పరివార్ అభియాన్" కు ఆమె శ్రీకారం చుట్టారు.

ఈ కార్యక్రమానికి డీసీహెచ్ఎస్ సునీత,జీజీహెచ్ సూపరిండెంట్ రాధ, ఆల్వాల్ మున్సిపల్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ యాదగిరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా ప్రోగ్రాం అధికారులు, నిపుణ వైద్యులు, ప్రజా ప్రతినిధులు, పత్రికా ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఆల్వాల్ పిహెచ్సీ వైద్యాధికారి డా. శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించగా, సిబ్బంది డా. సుప్రియ, డా. అనెగ్, డా. శైలజ తదితరులు సమన్వయం చేశారు.

జిల్లా వ్యాప్తంగా 121 ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. రోజుకు 11 శిబిరాలు నిర్వహించనున్నారు. ఇవి ఏరియా హాస్పిటల్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ హెల్త్ సెంటర్లు వంటి ప్రదేశాల్లో జరుగుతాయి.

ఈ శిబిరాల్లో గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన మందుల పంపిణీ, కౌన్సిలింగ్ సదుపాయాలు కల్పించనున్నారు. ప్రసూతి, గైనకాలజీ, పిల్లల, నేత్ర, దంత, చర్మ, ఈఎన్?టి, సైకియాట్రీ నిపుణుల వైద్య సేవలు అందించనున్నారు. బీపీ, షుగర్, క్యాన్సర్, టిబి, హిమోగ్లోబిన్ సమస్యలపై పరీక్షలు చేసి, అవసరమైతే



పెద్ద ఆసుపత్రులకు రిఫరల్ సదుపాయం కల్పించబడుతుంది.

అలాగే రక్తహీనత నివారణ, పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలు చేపడతారు. బలహీనంగా ఉన్న పిల్లలకు (సామ్ %ు% మాం) ప్రత్యేక చికిత్స, మార్గనిర్దేశం అందించనున్నారు. కిశోర బాలికలకు ప్రత్యేక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు మానసిక ఆరోగ్య నిపుణులచే కౌన్సిలింగ్ కూడా ఏర్పాటు చేయబడుతుంది.



# ఘనంగా ప్రజా పాలనా దినోత్సవం

### జాతీయ జెండాను ఎగురావేసిన అధికారులు

**దోమ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17)ః**
నిరంకుశ నిజాం పాలనకు తలవంచిన రోజు రాక్షస రజాకర్ల పైశాచిక కరాల కృత్యాలకు చరమగీతం పాడిన రోజు.. నిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చిన రోజు?సర్దార్ వల్లభభాయి పటేల్ ఉక్కు సంకల్పం, భారత మిలటరీ ధైర్య సాహసాలు, తెలంగాణ ప్రజల పోరాటాలు, ఎందరో వీరుల అహుతులు ఈ సమస్తం కలిసి తెలంగాణ విమోచన సాధించిన చారిత్రక ఘట్టం సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం. బుధవారం నాడు తెలంగాణ గర్వదినం మాత్రమే కాకుండా, స్వేచ్ఛా సమాజం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకునే పవిత్రమైన రోజు కూడా. ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ ఎగరవేయడం జరిగింది. దోమ మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ముందు గోవిందమ్మ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఎంపీడీవో కార్యాలయం ముందు పి.గ్యామా , మండల విద్యాధికారి వెంకట్ , ఐకెపి సెంటర్ ముందు ఏపీవో శోభ, దోమ మండల వివిధ గ్రామ పంచాయతీలలో,పాఠశాలల్లో జాతీయ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బంగ్లా యాదయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ జాకటి వెంకటయ్య, రైతు వేదికలయందు వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు,ఉప తాహాశీ ల్దార్ నర్సింలు, దోమ మండల వివిధ క్లస్టర్ల ఏ ఈ ఓ లు, బాబ్య, చెన్నయ్య, శ్రావణ్,ఆర్.ఐ లు రాంచంద్రర్ రావు, సుదర్శన్ ,దోమల మహిళా సంఘం అధ్యక్షురాలు అనసూయ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, ఆంజనేయులు గౌడ్, నివాళులు అర్పిస్తూ తెలంగాణ ప్రజలందరికీ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.





# మేడ్చల్ ప్రజా పరిపాలన దినోత్సవంలో తోటకూర వజ్రేష్

- నిరంకుశ పాలనకు ముగింపు
- ప్రజలకు న్యాయం కాంగ్రెస్ ద్వారానే సాధ్యం



**మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 17):**
"అరాచక పాలన నుండి విముక్తి పొందిన రోజు ఇదే. ప్రజాపాలనతోనే అన్ని వర్గాలకు న్యాయం సాధ్యం అవుతుంది. ఆ ప్రజా పరిపాలనను అమలు చేయగలిగేది కాంగ్రెస్ పార్టీ ద్వారానే" అని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.

సెప్టెంబర్ 17 ప్రజా పరిపాలన దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని వివేకానంద విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా వజ్రేష్ మాట్లాడుతూ – తెలంగాణ చరిత్రలో ఇది అత్యంత ముఖ్యమైన రోజు అని పేర్కొన్నారు. నిరంకుశ నిజాం పాలన నుండి విముక్తి పొంది, హైదరాబాద్ సంస్థానం సమైక్య భారతదేశంలో విలీనమైన చారిత్రాత్మక దినమని గుర్తుచేశారు. ఎంతోమంది వీరుల త్యాగాల ఫలితంగా ఈ స్వేచ్ఛ లభించిందని అన్నారు. అనంతరం ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు సాయి పేట శ్రీనివాస్, మేడ్చల్ మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ రమేష్, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దౌల్తాబాద్‌లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



**వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్(సెప్టెంబర్ 17):**
మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించరు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు అశోక్, తాలూకా కన్వీనర్ కొండ్రు నరసింహులు, బిజెపి మాజీ మండల అధ్యక్షులు సతీష్ ముదిరాజ్, బీజేపీ నాయకులు అంజన్ కుమార్, బుగ్గప్ప, శానప్ప, రామకృష్ణ, మాధవ్, గోపాల్, బసవరాజ్, మల్లేష్, ప్రతాపరెడ్డి బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళికాదేవి విశ్వ కర్మ యజ్ఞ మహోత్సవలు



దోమ, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 17)ః దోమ మండల పరిధిలోని దొంగ ఎనికే పల్లి గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో కాళికాదేవి దేవస్థానం నందు విశ్వ కర్మ యజ్ఞ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనీ లో మల్లేశం చారి నాగేంద్ర చారి,కృష్ణస్వామి చారి,మన చారి, చంద్రశేఖర్ ఆచారి. బ్రహ్మం చారి, వీరన్న చారి, కరుణాకర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 17): కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం పాఠశాలలో విధులు నిర్వహించి పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులు లక్ష్మణ్, మోహన్‌బాబును కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమ్మరి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ జనార్ధన్, అంగన్‌వాడీ టీచర్ రాములమ్మ, సయ్యద్ పాష, మహేశ్ తదితరులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శరణబసప్ప, ఉపాధ్యాయురాలు పూజిత, పాఠశాల విద్యా కమిటీ చైర్ పర్సన్ నర్సమ్మ, పంచాయతీ కార్యదర్శి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

**కొడంగల్, మేజర్న్యూస్ (సెప్టెంబరు 17):** తెలంగాణ విలీన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎండీ.మైమూద్ అన్నారు.



బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విలీన దినోత్సవం విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణిని అవలంభిస్తున్నాయని ఆరోపించారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి శ్యామ్‌సుందర్, కోస్గి మండల కార్యదర్శి చౌడాపూర్ శ్రీనివాస్, నాయకులు సురేశ్‌గౌడ్ పాల్గొన్నారు.